## రైతుల సంక్షేమమే సిఎం లక్ష్యం : గాడిపల్లి భాస్కర్

**గజ్వేల్, జనవరి 9 (ప్రభాతవార్త):** రైతులను రాజును చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పనిచేస్తున్నారని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ పేర్కొన్నారు. బుధవారం గజ్వేల్ పట్టణంలో ఇందిరాపార్కు చౌరస్తా వద్ద ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతు భరోసా కింద పెట్టుబడి సహాయం ఎకరానికి రూ.12వేలు ఇవ్వనున్నట్లు నిర్ణయం తీసుకోవడం అభినందనీయమన్నారు. రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజల కోసం పనిచేస్తున్న ఏకైక వ్యక్తి రేవంత్‌రెడ్డి అన్నారు. గత ప్రభుత్వంలో రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేశారని, కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతే రాజు అన్నారు. అన్నదాతలతోపాటు అన్నివర్గాల అభివృద్ధి, సంక్షేమం రూపకల్పన జరుగుతుందన్నారు. ఇళ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కొరకు రూ.5 లక్షలను ప్రభుత్వం కేటాయిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మడుపు భూంరెడ్డి, సుభాష్‌చంద్రబోస్, గాడిపల్లి అనూఫ్, గాడిపల్లి శ్రీనివాస్, మురళి, రామచంద్రాచారి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



# మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
# వార్త

## ఆయిల్‌ఫామ్ సాగుకు రైతులు ముందుకు రావాలి

**ములుగు, జనవరి 9 (ప్రభాతవార్త):** ఆయిల్‌ఫామ్ సాగుకు ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సువర్ణ, సహాయ వ్యవసాయ సంచాలకులు అనిల్‌కుమార్ తెలిపారు. గురువారం ములుగు రైతువేదికలో ఆయిల్‌ఫామ్ సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయిల్‌ఫామ్ సాగుతో రైతులు అధిక లాభాలు పొందవచ్చన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 12వేల ఎకరాల్లో ఆయిల్‌ఫామ్ పంట సాగు చేస్తున్నట్లు తెలిపారు. 50వేల ఎకరాలలో అయిల్‌ఫామ్ సాగు లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొన్నారు. సాగుకు జిల్లాలోని రైతులు ముందుకు రావాలని సూచించారు. జిల్లాలో ఆయిల్‌ఫామ్ ఇండస్ట్రీ జూన్ నెలలో ప్రారంభమవుతుందని, ప్రారంభం నాటికి 20వేల ఎకరాలలో ఆయిల్‌ఫామ్ సాగు లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు పేర్కొన్నారు. ఏడాదికి 4వేల ఎకరాలు టార్గెట్ ఇస్తే వెయ్యి ఎకరాల్లో ఆయిల్‌ఫామ్ సాగు చేయించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ అనిల్‌కుమార్, ఏఓ ప్రగతి, ఏఈఓలు పృధ్విరాజ్, అనూజ్ఞ, నివేదిత, రైతులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ మను చౌదరి

## అభివృద్ధి పనులను త్వరగా పూర్తిచేయాలి

### సిద్దిపేట జిల్లా కలెక్టర్ మనుచౌదరి

**సిద్దిపేట,ప్రభాతవార్త ప్రతినిధి:** జిల్లాలో ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా గ్రామ పంచాయతీ, అంగన్ వాడీ, సీసీ రోడ్లు తదితర పనులు చేపట్టడం జరిగిందని అనుమతి పొందిన అంగన్‌వాడీ భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేయాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి సూచించారు. జిల్లా కలెక్టరేట్‌లో గురువారం ఎన్ఆర్ఈజీఎస్, 15వ ఆర్థిక సంఘంద్వారా వివిధ అభివృద్ధి పనుల కోసం మంజూరై చేపట్టిన పనులపై జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మాణ పనులకు భూ సమస్యలు ఉంటే వెంటనే వివరాలు అందించాలన్నారు. ఇంకా ప్రారంభించాల్సిన పనుల వివరాలు అందజేయాలన్నారు. పనులకు అదనంగా నిధులు అవసరం అయితే వివరాలు తెలుపాలన్నారు. 15 ఆర్థిక సంఘం ద్వారా చేపడుతున్న సబ్ సెంటర్‌ల నిర్మాణాలను పూర్తి చేయాలన్నారు. పనుల పురోగతిపై ప్రతివారం సమీక్షించడం జరుగుతుందన్నారు. అధికారులు గ్రామాల్లో పర్యటిస్తూ పనుల పురోగతి, నాణ్యతను పరిశీలించాలన్నారు. పనులను ఈ ఆర్థిక సంవత్సరం చివరిలోగా పూర్తి చేయాలన్నారు. టెండర్ దశలో ఉన్న వాటిని త్వరగా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సంక్షేమశాఖ అధికారి శారద, జిల్లా వైద్యాధికారి పల్వన్ కుమార్,వివిధశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గురుకులాల్లో అడ్మిషన్లకు దరఖాస్తు ఆహ్వానం

### -మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్



గోడపత్రికను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ రాహుల్‌రాజ్, అదనపుకలెక్టర్ నగేష్

**సంగారెడ్డి బ్యూరో, జనవరి 9 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో నడుస్తున్న గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో అడ్మిషన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పిలుపునిచ్చారు. గురువారం కలెక్టరేట్‌లో గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ గోడపత్రికను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ తల్లిదండ్రులు విద్యార్థులను గురుకులాల్లో చేర్పించేందుకు ఫిబ్రవరి 1వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ప్రభుత్వ విద్యాలయాల్లో చేరి ఉన్నత భవిష్యత్తుకు మార్గం సుగమం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, రీజనల్ కోఆర్డినేటర్ గంగరామ్ నాయక్, జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాస్ రాయ్, కౌడిపల్లి పాఠశాల ప్రిన్సిపల్ ఫణి కుమార్, ఉపాధ్యాయుడు ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## క్యాలెండర్‌ను ఆవిష్కరించిన అడిషనల్ కలెక్టర్



నూతన సంవత్సరపు క్యాలెండర్‌ను ఆవిష్కరించిన అడిషనల్ కలెక్టర్

**నర్సాపూర్ జనవరి 9, ప్రభాతవార్త :** తెలంగాణ రైతు రక్షణ సమితి మెదక్ జిల్లా కమిటీ తరఫున గురువారం 2025 నూతన సంవత్సరపు క్యాలెండర్‌ను మెదక్ జిల్లా అడిషనల్ కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షులు పత్రాల యాధాగౌడ్, జిల్లా గౌరవా ధ్యక్షుడు అక్కమ్మొల మైసయ్య యాదవ్, ఉపాధ్యక్షులు మాసునూరు శ్రీశైలం యాదవ్, అంతం గారి వెంకటేశం, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రం బాబా గౌడ్, ప్రధాన కార్యదర్శి షేక్ మదార్ ,ముఖ్య సలహాదారులు మిరియాల చంద్రశేఖర్‌గుప్త, జిల్లా కార్యదర్శులు చౌడం నరేందర్, బోయిని రమేష్ యాదవ్, సంపత్ యాదవ్, జిల్లా ప్రచార కార్యదర్శి మామిడి నర్సారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు కురుమ బేతయ్య ,ఎం నారాయణ, ఎల్లం యాదవ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థినిలు సఖి కేంద్రం సందర్శన

**సంగారెడ్డి బ్యూరో, జనవరి 9 ప్రభాతవార్త:** మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థినిలతో కలిసి స్థానిక సఖి కేంద్రాన్ని క్షేత్ర సందర్శన చేసినట్లు కళాశాల మహిళా సాధికారత విభాగం సమన్వయకర్త సుధారాణి తెలిపారు. 50 మంది విద్యార్థులు సఖి కేంద్రాన్ని సందర్శించినట్లు తెలిపారు. సఖి కేంద్రం సెంట్రల్ అడ్మినిస్ట్రేటర్ రేణుక మాట్లాడుతూ సఖి కేంద్రం ఎలాంటి సహాయ సహకారాలు అందిస్తుందో తెలిపారు. ప్రస్తుత సమాజంలో స్త్రీలు, బాలికలు, గృహహింస, పనిచేసేచోట లైంగిక వేధింపులు, పిల్లల అక్రమ రవాణా, విద్యాసంస్థలలో లైంగిక వేధింపులు, అత్యాచారాలు, యాసిడ్ దాడులు మొదలైన హింసల నుండి రక్షణ కల్పించడమే సఖి కేంద్రం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఇలాంటి బాధిత స్త్రీల కోసం తాత్కాలిక వసతి, అవసరమైన వైద్య సేవలు అందించడం, కేసులు నమోదు చేయించి వారి సమస్యలకు పరిష్కారాన్ని అందించడమే సఖి కేంద్రం ప్రధాన ఉద్దేశం అని తెలిపారు. ఈ క్షేత్ర సందర్శనలో కళాశాల అధ్యాపకులు సుధారాణి, డాక్టర్ శ్రీలత, హరిత, నిదర్శిని, విద్యార్థినిలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సఖి కేంద్రం సెంట్రల్ అడ్మినిస్ట్రేటర్ రేణుక

## గణతంత్ర దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేయాలి

### సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



మాట్లాడుతున్న కలెక్టర్ క్రాంతి వల్లూరు

**సంగారెడ్డి మున్సిపాలిటీ,జనవరి 9, ప్రభాతవార్త:** జనవరి 26 గణతంత్ర దినోత్సవం సందర్భంగా అన్ని ఏర్పాట్లు చేయాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ క్రాంతి వల్లూరు అధ్యక్షతన జనవరి 26, గణతంత్ర దినోత్సవ కార్యక్రమాల ఏర్పాట్లపై ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ కాంప్లెక్స్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురితోకలిసి వివిధశాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. గణతంత్ర దినోత్సవ వేడుకలకు సంబంధించిన వేదికను తగిన శ్రద్ధతో ఏర్పాటు చేయాలని పరేడ్ ప్రదర్శనకు అన్నిశాఖల నుంచి సమన్వయం చేసుకొని ఎలాంటి లోటుపాట్లు లేకుండా చేయాలన్నారు. జిల్లాలో సురక్షితమైన వాతావరణంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించేందుకు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని పోలీసు శాఖకు సూచించారు. వేడుకలు జరిగే ప్రాంతంలో ప్లాస్టిక్‌ను నిషేధించాలన్నారు. శుభ్రత పనులను పూర్తిచేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల ద్వారా జరుగుతున్న అభివృద్ధిపనులను తెలిపే శకటాల ప్రదర్శనలతో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలన్నారు. ప్రతి శాఖ తన పనిని సమయానికి పూర్తి చేసి, నిర్దేశిత సమయానికి అన్ని ఏర్పాట్లను పూర్తిచేయాలని ఆదేశించారు. సమీక్ష సమావేశంలో డిఆర్ఓ పద్మజరాణి, పోలీస్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

### విద్యార్థులను చితకబాదిన సంఘటనపై

## గురుకుల పాఠశాలలో జిల్లా జడ్జి విచారణ

### బాత్‌రూం, మరుగు దొడ్ల నిర్వహణపై జిల్లా జడ్జీ స్వాతిరెడ్డి ఆగ్రహం



దుద్దెడ గురుకుల పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడుతున్న జిల్లా జడ్జీ స్వాతిరెడ్డి

**కొండపాక, జనవరి 9, ప్రభాతవార్త** మండల పరిధిలోని దుద్దెడ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఈనెల 8న విద్యార్థులను పిడి వాసు చితకబాదిన సంఘటనను తెలుసుకున్న సిద్దిపేట జిల్లా జడ్జీ, లీగల్‌సెల్ చైర్మన్ ఎస్. స్వాతిరెడ్డి స్పందించి గురువారం పాఠశాలను, కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె పిడి వాసు ఎంపిసి మొదటి సంవత్సరం విద్యార్థులను చితకబాదిన సంఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఒక్కొక్క విద్యార్థితో విడివిడిగా మాట్లాడి, దెబ్బలు తిన్న విద్యార్థుల చేతులను,వీపులను ఆమె పరిశీలించి వివరాలను సేకరించారు. పిడి ఎందుకు కొట్టాడని అడిగి అతనిపై విద్యార్థులతో దరఖాస్తు రాయించుకొని తీసుకున్నారు. అనంతరం అన్ని తరగతి గదులను, స్టోర్ రూంను, వంట గదిని, మరుగుదొడ్లను పరిశీలించి అసహనం వ్యక్తం చేశారు. బాత్రూం, మరుగుదొడ్ల నుండి దుర్వాసన వస్తుండడంతో ఆమె కర్చీఫ్‌తో ముక్కు మూసుకొని మరుగుదొడ్ల నిర్వహణ ఇదేవిధంగా ఉంటుందా అని పాఠశాల వైస్ ప్రిన్సిపల్ కృష్ణను ప్రశ్నించారు. విద్యార్థుల ద్వారా సేకరించిన సమాచారాన్ని సంబంధిత పైఅధికారులకు, జిల్లాకలెక్టర్‌కు పంపిస్తామన్నారు.

అదేవిధంగా బిఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జి వంటేరు ప్రతాప్‌రెడ్డి సైతం పాఠశాలలో విద్యార్థులతో విద్యార్థులతో మాట్లాడారు. పిడి వాసును వెంటనే సర్వీస్ నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అతడిపై చర్యలు తీసుకోకపోతే బిఆర్ఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. విద్యార్థులకు అండగా ఉంటామని హామీనిచ్చారు. దెబ్బలు తిన్న విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ జిల్లా జడ్జీ స్వాతిరెడ్డికి నిజాలు చెప్పి పిడిపై కంప్లైంట్ ఇచ్చినందుకు, వంటేరు ప్రతాప్‌రెడ్డికి చెప్పినందుకు ఉపాధ్యాయులు కక్షగట్టి విద్యార్థులను వేధింపులకు గురిచేసే అవకాశం ఉందని అందుకే పిడి వాసుతో పాటు స్టాఫ్ అందరిని బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. మరోసారి ఇలాంటి సంఘటన జరుగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు కోరారు. బుధవారం సంఘటనను ఎవరు వచ్చి అడిగినా చెప్పద్దంటూ ఉపాధ్యాయులు రాత్రి బెదిరింపులకు గురిచేసినట్లు తెలిపారు. ఈనెల 8న విద్యార్థులను తీవ్రంగా కొట్టి చికిత్స కోసం సిద్దిపేటకు తరలించారు.

ఈ విషయంలో పాఠశాలకు వెళ్లి విచారించిన పత్రిక విలేకరులతో బుధవారం ఎడ్చు కుంటు పిడి వాసు కొట్టిన దెబ్బలను, వాతలను, చేతులను చూపించిన విద్యార్థులు మరుసటి రోజు సిద్దిపేట జిల్లా జడ్జి ఎంక్వైరికి రాగా తమను వాసు సార్ కొట్టలేదని చెప్పడం కొసం మెరుపు. ఈ సంఘటనను బట్టి ఆ పాఠశాల అండ్ కళాశాలలో ఎమి జరుగుతుందో ఉహించవచ్చునని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోడం గమర్హం

## గ్రంథాలయాన్ని తనిఖీచేసిన రాష్ట్ర చైర్మన్

**గజ్వేల్, జనవరి 9 (ప్రభాతవార్త):** పట్టణంలో ఉన్న గ్రంథాలయాన్ని గురువారం రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్ అకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలో ఉన్న రికార్డులను పరిశీలించారు. గ్రంథాలయానికి వచ్చిన సందర్భంగా లైబ్రేరియన్ తిరుపతిరెడ్డి గ్రంథాలయ సంస్థ రాష్ట్ర చైర్మన్ రియాజ్‌ను శాలువాతో సన్మానించారు.

## రంగంపేట ప్రాథమిక పాఠశాలను సందర్శించిన ఎన్‌సిఈఆర్‌టి బృందం, ప్రధానోపాధ్యాయులు

**కొల్చారం, జనవరి 9 ప్రభాతవార్త:** మండల పరిధిలోని రంగంపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను గురువారం ఎస్‌సీఈఆర్‌టీ (సెంట్రల్ స్క్వేర్‌ఫౌండేషన్) బృందం, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, సీఆర్‌పీ సందర్శించడం జరిగింది. ఎస్‌సీఈఆర్‌టీ బృందం ఎఫ్ఎల్ఎన్ పర్యవేక్షణలో భాగంగా 5వ తరగతి తెలుగు, 3వ తరగతి ఇంగ్లీష్ తరగతి గది బోధనను పరిశీలించి, ఎఫ్ఎల్ఎన్ సోపానాలు, ఆలైన్‌మెంట్, వర్క్ బుక్స్ కృత్యాలను చూడటం జరిగింది. తరగతి వారిగా ఉన్న టీఎల్ఎం పరిశీలించి ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. అలాగే రికార్డులను, ఎఫ్ఎల్ఎన్ మూల్యాంకన ప్రశ్నాపత్రాలను, ప్రగతినివేదికలను పరిశీలించి ప్రధానోపాధ్యాయులు వెంకటేశంను అభినందించారు.కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఉపేందర్‌రెడ్డి, సీఆర్‌పీ రాములు, ఉపాధ్యాయులు హిమబిందు, విశ్వరూప, ఈ. గణేష్, జీ. పద్మజ తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న నాబార్డు సిజిఎం ఉదయ్‌భాస్కర్

## ఉచిత శిక్షణా కేంద్రాలతో మహిళలకు చేయూత

**సిద్దిపేట అర్బన్, జనవరి 9, ప్రభాతవార్త:** ఉచిత శిక్షణ కేంద్రాలు మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ఎంతో ఉపయోగపడతాయని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా వృద్ధి చెందాలని నాబార్డు సీజీఎం ఉదయ్ భాస్కర్ అన్నారు. సిద్దిపేటలో యూనియన్ బ్యాంకు, ఆర్‌సెటి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహిళల ఉచిత కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాన్ని గురువారం పరిశీలించి శిక్షణ తీసుకుంటున్నావారికి అవగాహన కల్పించారు. శిక్షణ తీసుకున్నవారు బ్యాంకులద్వారా రుణాలు తీసుకొని స్వంత వ్యాపారులు ఏర్పాటు చేసుకొని ఆర్థికంగా ముందుకు రావాలన్నారు. శిక్షణ తీసుకున్న వారికి సంస్థ నుంచి సర్టిఫికెట్లు అందించడం జరుగుతుందన్నారు.అనంతరం శిక్షణ కేంద్రం లోఉన్న వస్తువులను పరిశీలించి విషయాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో యూనియన్ బ్యాంకు రీజనల్ మేనేజర్ ఎ.వికాస్, నాబార్డు డిడిఎం నిఖిల్, ఆర్‌సిటి డైరెక్టర్ రాజలింగం, ఫ్యాకల్టీ నజీమ్ అలీ, నాగరాజు, సిబ్బంది ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## టేక్మాల్ మార్కెట్‌కు ఆదాయం ఫుల్..సౌకర్యాలు నిల్..!

### నీటి వసతులు, మూత్రశాలలు లేక ఇబ్బందులు.. తైబజార్ ఆదాయం మార్కెట్ అభివృద్ధికి వర్తించిదా..?

**టేక్మాల్, జనవరి 9, ప్రభాతవార్త:** జిల్లాలో తలమానికంగామారిన టేక్మాల్ సంతకు ఆదాయం ఫుల్లు సౌకర్యాలు నిల్లు అని చెప్పక తప్పదు..! వేలల్లోనఉన్న సంత ఆదాయాన్ని లక్షల్లోకి పెరిగింది. ఆదాయానికి మార్కెట్‌కు దానికి తగ్గట్టుగా సౌకర్యాలు కల్పించడంలో విఫలమయ్యారని చెప్పాలి. టేక్మాల్ మండలం జిల్లా నుండి కాకుండా వేరే రాష్ట్రాల నుండి పశువులను క్రయ విక్రయాలు జరిపించడానికి వ్యాపారస్తులు వస్తూ ఉంటారు. మహారాష్ట్ర కర్ణాటక బీదర్ నిజామాబాద్, ఆర్మూర్, కరీంనగర్, ఆంధ్రప్రదేశ్‌లోని ఒంగోలు గిత్తలు, నర్రలువంటి వివిధ జాతుల పశువులను కాడేడ్లను క్రయవిక్రయాలు, ఉద్గిర్ లాతూర్ నవాబ్‌పేట కోడెలకు ప్రత్యేకత ఉంది. అక్కడి నుండి వ్యాపారులు, దళారులు వస్తుంటారు. ప్రాంతాల నుంచి వచ్చే వ్యాపారులకు కనీస సౌకర్యాలు కరువయ్యాయని లబోదిబోమంటున్నారు. తాగేందుకు నీరు లేదు. కనీసం మూత్రశాలలు లేవు అంటూ సంతకొచ్చే వారంతా ఇబ్బందులకు గురవుతూ ఉన్నారు. దీంతోపాటు వ్యాపారాలు చేసుకునేవారికి కొంత మేరకు షెడ్లు నిర్మించినప్పటికి మరికొంత మందికి షెడ్లు లేక దిమ్మెలపై ఆధారమై ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ వ్యాపారాలు చేసుకుంటున్నాం అయినా మా ఇబ్బందులు మీకు పట్టవా అంటూ ప్రశ్నించకుండగానే ప్రశ్నిస్తున్న వ్యాపారులు వీరు. ఆయా ఆదాయాన్ని చూసుకొని మురిసే అధికారులు,పాలకులు వారి సౌకర్యాలపై దృష్టి సారించకపోవడం శోచనీయం దురదృష్టకరం. వేలల్లో ఉన్న ఆదాయాన్ని లక్షలు తెచ్చిపెట్టిన అంగడిపై అంత వివక్షత ఎందుకు అంటూ ప్రశ్నిస్తున్నారు. అంగడి ఆదాయంతోనే సంవత్సరమంతా జిపి నిర్వహణ ఖర్చు చేయొచ్చు అంటున్నారు. ఏది ఏమైనా వచ్చే పాలకులేకావచ్చు ఉండే అధికారులే కావచ్చు లక్షలు ఆదాయాన్ని సమకూర్చే సంతకు మరిన్ని సౌకర్యాలు సమకుర్చాల్సిన అవసరం ఎంతైనా ఉందని గుర్తిస్తే బాగుంటుందని స్థానికుల అభిప్రాయం.

టేక్మాల్‌గ్రామ పంచాయితీ - మార్కెట్ ఆదాయం వివరాలు

| | 2020-2023 | 20 23-2024 | 2024-25 |
|---|---|---|---|
| తైబజార్ | ~9,56,100 | 11,00,000 | 10,10,000 |
| పశువుల సంత | - 7,10,100 | 12,50,000 | 14,00,000 |
| మేకల సంత, గొర్రెల సంత | - 15,16,000 | 15,32,000 | 16,01,260 |

టేక్మాల్ మార్కెట్ తైబజార్ వేలం పాట వివరాలు..



సంతలో వ్యాపారులకు కూర్చునేందుకు షెడ్లు, సౌకర్యాలు లేని దృశ్యం



రోడ్డుకు మరమ్మతులు చేస్తున్న దృశ్యం

### వార్త ప్రభావం

## మాసన్‌పల్లి రోడ్డుకు మరమ్మతులు

**సిర్గాపూర్, జనవరి 9, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని నారాయణఖేడ్ నుంచి మాసన్‌పల్లి రోడ్డు విస్తరణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. నవంబరు 23వ తేదీన మాసన్‌పల్లి రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలి శీర్షికతో సమస్యలను 'ప్రభాతవార్త' వెలుగులోకి తెచ్చిన విషయం పాఠకులకు విధితమే. వార్త కథనానికి స్పందించిన కాంట్రాక్టర్ జీవుల తండా నుంచి సిర్గాపూర్ వరకు పనులను శరవేగంగా నిర్వహిస్తుండటంలో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు మరమ్మతులకు తీసిన గోతులు ఉన్నచోట రేడియం స్టిక్కర్‌లతో ప్రమాద సూచికలను ఏర్పాటుచేయాలని ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు. రోడ్డు నిర్మాణం పనులు త్వరిత గతిన పూర్తి చేయాలని ప్రజలు కాంట్రాక్టర్‌కు సూచిస్తున్నారు.

## స్వయం ప్రతిపత్తి హోదా కల్పించడం పట్ల కృతజ్ఞతలు

**గజ్వేల్, జనవరి 9 (ప్రభాతవార్త):** గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల బాలుర సముదాయంకు స్వయం ప్రతిపత్తి హోదా కలిగిన సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నిఖత్ అంజుం, ఐక్యూఏసీ కో-ఆర్డినేటర్ డాక్టర్ వెంకటేష్, అకాడమిక్ కో-ఆర్డినేటర్ కెప్టెన్ డాక్టర్ భవానిలు గురువారం ఉస్మానియా యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ నరేష్‌రెడ్డిని కలిసి అటానమస్ విషయాన్ని వివరించి తగిన సలహాలు కోరడం జరిగిందన్నారు. అదేవిధంగా స్వయం ప్రతిపత్తి హోదాకు సహకరించిన కమిషనరేట్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్‌లోని మల్టీ జోన్ టూ జాయింట్ డైరెక్టర్ ప్రొఫెసర్ రాజేందర్‌సింగ్, మల్టీజోన్ జాయింట్ డైరెక్టర్ ప్రొఫెసర్ యాదగిరి, అకాడమిక్ గైడెన్స్ అధికారి ప్రొఫెసర్ బాలభాస్కర్‌లను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.



ఆర్టీసీ డిపోలో అగ్నిప్రమాదం జరిగి దగ్ధమైన సీజ్ చేసిన వాహనాలు

## నర్సాపూర్ ఆర్టీసీ డిపోలో అగ్ని ప్రమాదం

### సీజ్ చేసిన వాహనాల దగ్ధం

**నర్సాపూర్, జనవరి 9, ప్రభాతవార్త:** పట్టణంలోని తెలంగాణ ఆర్టీసీ బస్ డిపోలో అగ్నిప్రమాదం జరిగి సీజ్ చేయబడిన ఐదు ఆటోలు, నాలుగు కార్లు దగ్ధమయ్యాయి. గతంలో ఆర్టీఏ అధికారులు ఆధ్వర్యంలో జరిగిన తనిఖీలో సీజ్ చేసిన వాహనాలను గతంలో ఫైర్ స్టేషన్ ఆఫీస్ వద్ద ఉండగా ఇటీవలే ఆర్టీసీ డిపోలో ఉంచడం జరిగింది. కాగా గురువారం ఉదయం ప్రమాదవశాత్తు నిప్పంటుకొని పొగలు రావడంతో డిపో సిబ్బంది వెళ్లి చూడగా సీజ్ చేసిన వాహనాలకు నిప్పంటుకొని మంటలు రావడం కనిపించింది. వెంటనే సిబ్బంది ఫైర్ స్టేషన్‌కు సమాచారం అందించారు. ఫైర్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేశారు. అప్పటికే వాహనాలకు పూర్తిగా కాలిపోయాయి.ఈ సంఘటనలో పక్కనేఉన్న స్కూల్ బస్సుకు ఎటువంటి ప్రమాదం జరగలేదు. నర్సాపూర్ ఆర్టీసీ డిపో ఇంచార్జీ మేనేజర్ లక్ష్మణ్ ఆర్టీసి సిబ్బంది పోచయ్య, జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నపై దాడి చేసిన తమ్ముడు

**పాపన్నపేట, జనవరి 9, ప్రభాతవార్త:** పాతకక్షలను దృష్టిలో పెట్టుకుని సొంత అన్నపై తమ్ముడు కొడుకుతో కలిసి దాడిచేసిన సంఘటన మండల పరిధిలోని మిన్పూర్‌లో బుధవారం రాత్రి జరిగింది. పోలీసులు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం...గ్రామానికి చెందిన కరొల్ల దేవయ్య ముగ్గురు కుమారులకు 12 ఎకరాల భూమిని పంచిపెట్టాడన్నారు. దేవయ్య కుమారుడు గంగయ్య పోలీసు ఉద్యోగ రీత్యా సంగారెడ్డిలో స్థిరపడిపోగా తన భూమిని తమ్ముడు లక్ష్మీనారాయణకు కౌలుకు ఇస్తూ సంగారెడ్డిలోనే నివాసం ఉంటున్నాడు. ఈమారు భూమిని తమ్ముడికి కాకుండా ఇతరులకు కౌలుకు ఇవ్వడంతో రెండవ అన్న బాలయ్య తనపై తప్పుడు సమాచారం ఇచ్చినందుకే అన్న గంగయ్య ఇతరులకు కౌలుకు ఇచ్చారని మనుసులో పెట్టుకుని కుమారుడు భూపాల్‌తో కలిసి అన్న బాలయ్యను అంతమొందించాలని పన్నాగం పన్ని బుధవారం రాత్రి వ్యవసాయ పొలం వద్ద రాళ్లు, కర్రలతో దాడి చేసి తీవ్రంగా గాయ పర్చారన్నారు. విషయం తెలుసుకున్న గ్రామస్థులు క్షతగాత్రుడు బాలయ్యను చికిత్సనిమిత్తం మెదక్ ఆసుపత్రికి తరలించారు. బాలయ్య భార్య సీతమ్మ ఫిర్యాదుమేరకు లక్ష్మీనారాయణ, భూపాల్‌లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాస్‌గౌడ్ వివరించారు.

## ప్రజ్ఞాపూర్‌లో ఈత చెట్ల దగ్ధం

**గజ్వేల్, జనవరి 9 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్ ఎర్రకుంట చెరువు కట్టపై ఇరువైపులా ఉన్న ఈత చెట్లను గుర్తుతెలియని వారు దగ్ధం చేశారు. గురువారం ఉదయం గౌడ సంఘం నాయకులు ఈత కల్లు సేకరించడానికి వెళ్లగా సుమారు 30 చెట్లు పూర్తిగా దగ్ధమైనట్లు కనిపించాయి. దీంతో ఆబ్కారీ అధికారులకు ఫిర్యాదు చేయడంతో వారు సంఘటనా స్థలానికి వచ్చి దగ్ధమైన ఈత చెట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజ్ఞాపూర్ గౌడ సంఘం నాయకులు మల్లేశంగౌడ్, మామిడి నరేష్‌గౌడ్, కొలిశాల శ్రీనివాస్‌గౌడ్, బూసన్నగారి రాజుగౌడ్, మామిడి సురేష్‌గౌడ్, చెక్కిళ్ల రమేష్‌గౌడ్‌లు మాట్లాడుతూ ఈత చెట్లను గుర్తుతెలియని వారు దగ్ధం చేశారని తెలిపారు. కుల వృత్తిని నమ్ముకొని జీవిస్తున్నామని, ఈత చెట్లను దగ్ధం చేసిన వారిని గుర్తించి తమకు తగిన న్యాయం చేయాలని అధికారులను కోరారు.



దగ్ధమైన ఈత చెట్టును పరిశీలిస్తున్న ఆబ్కారీ అధికారులు

## వార్షికోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ



వార్షికోత్స వాల పోస్టర్ ఆవిష్కరణచేస్తున్న ఉత్స వనిర్వాహకులు తదితరులు

**నర్సాపూర్, జనవరి 9, ప్రభాతవార్త:**
నర్సాపూర్‌లోని శీతలమాత (నల్ల పోచమ్మ) దేవాలయ 9వ వార్షికోత్సవ ఉత్సవాలు ఈనెల 17, 18 తేదీలలో నిర్వహించనున్నారని నిర్వాహకులు తెలిపారు. ఈమేరకు నల్లపోచమ్మ దేవాలయం వద్ద గురువారం శీతలామాతా, నల్లపోచమ్మ వార్షికోత్సవ ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈమేరకు ఈవార్షికోత్సవాలు ఈనెల 17న ప్రారంభం కాగా శుక్రవారం ఉదయం పదిగంటలకు లక్ష పుష్పార్చన, అమ్మవారి ఊరేగింపు, 18న శనివారం ఉదయం చండీయాగం, సాయంత్రం సామూహిక బోనాల ఊరేగింపు ఉంటుందని వారు తెలిపారు. ఈవార్షికోత్సవ ఉత్సవాలకు పట్టణ ప్రజలు. పరిసరా గ్రామాల ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలన్నారు. అంతేగాక ప్రతినిత్యం అన్నదాన కార్యక్రమం ఉంటుందని ఉత్సవాల నిర్వాహకులు తెలిపారు. ఈకార్యక్రమంలో ఉత్సవనిర్వాకులు దండు దశరథ, చౌటి జగదీశ్వర్, దిగంబర్, గాజుల ప్రవీణ్, కొండికుమార్, శ్రీనివాస్‌గౌడ్, ఎల్లపురం శ్రీను, కొండి దుర్గేస్, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



మాట్లాడుతున్న సైంటిస్టు రవికుమార్

**చిన్నశంకరంపేట, జనవరి 9, ప్రభాతవార్త:**
మహిళలు అన్నిరంగాల్లో రాణించాలని సైంటిస్టులు రవికుమార్, భార్గవిలు అన్నారు. గురువారం మండలకేంద్రంలోని సమాఖ్యాభవనంలో మహిళలకు సేంద్రీయ వ్యవసాయం, వర్మీ కంపోస్టు, సేంద్రియ పదార్థాలతో సబ్బులు, టైలరింగ్, పెరటి కూరగాయల పెంపకంపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. కృషి విజ్ఞానకేంద్రం నుండి సైంటిస్టులు రవికుమార్, భార్గవిలు హజరయ్యారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో దామోదర్, జెడిఎం, ఈజీఎమ్ఎమ్, ఏపీఎం లక్ష్మీనారాయణ ట్రైనర్ పార్వతిలు పాల్గొన్నారు.

## మండల, పట్టణ బిజెపి అధ్యక్షుల ఎన్నిక



సమావేశంలో పాల్గొన్న బిజెపి నాయకులు

**రామాయంపేట, జనవరి 9, ప్రభాతవార్త:**
రామాయంపేట పట్టణ భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షుడిగా శీలం అవినాష్‌రెడ్డి, మండల అధ్యక్షునిగా గొల్లపల్లి నవీన్‌గౌడ్ ఎన్నికయ్యారు. గురువారం స్థానిక బిజెపిపార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వీరి ఎన్నిక జరిగింది. బిజెపి జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, నియోజకవర్గ ఇంచార్జి పంజా విజయ్‌కుమార్, ఎలక్షన్ ఇంచార్జి మీసాల చంద్రయ్య ఆధ్వర్యంలో ఎన్నికలను నిర్వహించారు. ఎన్నికైన మండల, పట్టణ అధ్యక్షులకు వీరి సమక్షంలో పార్టీ బాధ్యతలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్నికైన అధ్యక్షులు మాట్లాడుతూ పార్టీని మరింత బలోపేతం చేస్తామని, దేశం కోసం ధర్మం కోసం 2028లో రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్రంలో జెండా ఎగురవేయడానికి శాయశక్తుల కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా ఇద్దరు అధ్యక్షుల ఎంపీ మాధవనేని రఘునందన్‌రావుకు కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఈ సమావేశంలో బిజెపి పార్టీ సీనియర్ నాయకులు వెలుముల సిద్దరాములు, రాగి రాములు, చింతల శేఖర్, వెలుముల రమేష్, శంకర్‌గౌడ్, కటికె కార్తిక్, నరేందర్‌చారి పాల్గొన్నారు.

## రాలకత్వ గ్రామ యువకులకు అవార్డులు



అవార్డులు అందుకున్న రాలకత్వ గ్రామ యువకులు

**పటాన్‌చెరు, జనవరి 9, ప్రభాతవార్త:**
సంగారెడ్డిపట్టణంలో యువజనవారోత్సవాలను పురస్కరించుకొని రాష్ట్ర యువజన సంఘాల సమితి ఆధ్వర్యంలో యువజన సంఘాల సేవలను వివిధ సంస్థల సేవలను గుర్తించి సమాజంలో మరింత సేవలను చేయాలని ఉద్దేశంతో తెలంగాణ యువజన సంఘాల సమితి అధ్యక్షుడు కూన వేణుగోపాలకృష్ణ చేతుల మీదుగా అవార్డులను అందుకున్న జిన్నారం మండలం రాళ్లకత్వ గ్రామానికి చెందిన యువకులు సంగారెడ్డి జిల్లా యువజనసంఘాల ఉపాధ్యక్షుడు ఆది రామకృష్ణ యంగ్ ఇండియన్ యూత్ సభ్యుడు నీరుడి మహేష్ అమ్మ సేవ ఫౌండేషన్ అధ్యక్షుడు బయన్న శ్రీకాంత్ సేవలను గుర్తించి అవార్డులు ప్రధానం చేయడం జరిగింది. ఈ అవార్డు రావడం తో మాలో నూతన ఉత్తేజాన్ని నింపి మరిన్ని సేవాకార్యక్రమాలను చేయాలని ప్రోత్సహించడం జరిగింది.

## అటవీ కళాశాలలో ఉచిత వైద్యశిబిరం

**ములుగు, జనవరి 9, ప్రభాతవార్త:**
ములుగు మండలకేంద్రంలోని అటవీ కళాశాల మరియు పరిశోధన సంస్థ (ఎఫ్‌సీఆర్ఐ)లో ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎన్.శ్రీనిధి ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. అటవీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్, లయన్స్ క్లబ్ హైద్రాబాద్‌ల ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించిన ఈవైద్యశిబిరంలో నేత్రపరీక్షలు, రక్తనమూనాపరీక్షలు నిర్వహించారు. అనంతరం అందరూ రక్తదానం చేశారు. ఈశిబిరంలో కళాశాల జాయింట్ డైరెక్టర్ పి.శ్రీనివాస్‌రావు, డిప్యూటీ డైరెక్టర్ కవిత, ఫిజికల్ డైరెక్టర్ ఉపేంద్ర, పీఈటీ నరేష్, కళాశాల అధ్యాపకులు, నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతి ఉద్యోగి ఒత్తిడిలేని జీవితం కొనసాగించాలి

### సైకాలజిస్ట్ సునీత కొర్రపాటి




స్ట్రెస్ మేనేజ్‌మెంట్‌పై ఒకరోజు సెషన్‌లో పాల్గొన్న అధికారులు, తదితరులు

**నర్సాపూర్, జనవరి 9, ప్రభాతవార్త:**
ప్రతి ఉద్యోగి తన ఉద్యోగజీవితం, వ్యక్తిగత జీవితాన్ని ఒత్తిడిలేకుండా నిర్వహించుకోవాలని సైకాలజిస్ట్ సునీత కొర్రపాటి సూచించారు. గురువారం నర్సాపూర్ మండలకేంద్రంలో పంచాయతీరాజ్ మరియు ఐసిడిఎస్ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో స్ట్రెస్ మేనేజ్‌మెంట్ పై ఒకరోజు సెషన్ నర్సాపూర్ పట్టణంలోని యాదవ్ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, డిఎల్‌పివో సాయిబాబా, ఎంపిడివో మధులత, సిడిపివో హేమా భార్గవి, ఎంపివో వైద్య శ్రీనివాస్, ఏపివో అంజిరెడ్డి, ఏపిఎం గౌరిశంకర్, తదితర అధికారులు పాల్గొనగా ఈకార్యక్రమానికి ప్రఖ్యాత సైకాలజిస్ట్ సునీత కొర్రపాటి వ్యాఖ్యాతగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఈకార్యక్రమంలో భాగంగా ఆమె మాట్లాడుతూ మనిషికి వ్యక్తిత్వాన్నిబట్టి వారి భావాలుంటాయని తెలిపారు. పుటినతర్వాత వ్యక్తిత్వం పరిసరాలను, వాతావరణాలనుబట్టి వస్తుందన్నారు. జీన్స్ అనేది పుట్టుకతోనే వస్తుందని తెలిపారు. ఈమేరకు మనిషి వ్యక్తిత్వం ఎలా ఉండాలో తెలుసుకోవల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈమేరకు ప్రతి ఉద్యోగి తన ఉద్యోగజీవితంలో వ్యక్తిగతజీవితాన్ని ఒత్తిడిలేకుండా ఎలా నిర్వహించుకోవాలి అనే కార్యక్రమాలపై సమగ్ర అవగాహన కల్పించి ఒత్తిడిలేని పని వాతావరణం, ఇంటి వాతావరణం సృష్టించేదిశగా ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమానికి నర్సాపూర్‌మండలంలోని అన్ని ప్రభుత్వశాఖల అధికారులు, ఉద్యోగస్థులు 125మంది పాల్గొనడం జరిగింది. ఈకార్యక్రమంలో జిల్లాపంచాయతీ అధికారి యాదయ్య, డిఎల్‌పిఓ సాయిబాబా, ఎంపీడీవో మధులత, సిడిపిఓ హేమాబార్గవీ, ఎంపీఓ, వైద్య శ్రీనివాస్, ఏఈఆర్‌డబ్ల్యుఎస్ లక్ష్మీప్రసాద్, ఏపీవో అంజిరెడ్డి, ఏపీఎం గౌరిశంకర్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు సరళాకుమారి, వివిధహాస్టల్లో వార్డెన్లు, సిబ్బంది, పంచాయతీకార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, సిసిలు, మున్సిపల్‌సిబ్బంది, పాల్గొన్నారు.

## నర్సాపూర్‌లో ముగ్గుల పోటీలు

**నర్సాపూర్, జనవరి 9, ప్రభాతవార్త:**
ఈనెల 11న శనివారం నర్సాపూర్ పట్టణంలో సంక్రాంతిపండగను పురస్కరించుకొని ముగ్గులపోటీలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈమేరకు నర్సాపూర్ పట్టనంలోని 10వ వార్డు, 11వ వార్డులోగల వారు పాల్గొంటారని తెలిపారు. ఈముగ్గులపోటీలను నర్సాపూర్ తూప్రాన్ రోడ్డులోగల రింగుల ప్రసాద్ ఇంటి పక్కనగల గ్రౌండ్‌లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఉదయం 10నుండి 11గంటల వరకు ముగ్గులపోటీలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ ముగ్గులపోటీల్లో ఆసక్తి కలిగిన వారు ముగ్గుల పోటీల్లో పాల్గొని బహుమతులు గెలుచుకోవాలని నిర్వాహకుల తెలిపారు. ఈకార్యక్రమంలో నిర్వాహకులు రింగుల ప్రసాద్ జ్ఞానేశ్వర్ నాగరాజుగౌడ్ శ్రవణ్‌కుమార్ మహిపాల్‌రెడ్డి అశోక్‌రెడ్డి మిత్రబృందం, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్పీఎల్ విజేతకు మొమెంటో



క్రీడాకారునికి మొమెంటో అందజేస్తున్న దృశ్యం

**రామాయంపేట, జనవరి 9, ప్రభాతవార్త:**
రామాయంపేట పట్టణంలో జరుగుతున్న ప్రీమియర్ లీగ్ మ్యాచ్‌లలో బిఎంఆర్, సీఆర్ఆర్, ఎస్ఈకె జట్లు విజయం సాధించి ప్రతిభను చాటాయి. రామాయంపేట కళాశాల మైదానంలో గురువారం జరిగిన మొదటి మ్యాచ్‌లో బిఎంఆర్, జెటి జట్లు పోటీ పడగా బిఎంఆర్ 9 పరుగుల తేడాతో విజయం సాధించింది. రెండవ మ్యాచ్‌లో పిఎన్ఆర్, సిఆర్ఆర్ జట్లు పోటీపడగా సిఆర్ఆర్ ఎనిమిది వికెట్ల తేడాతో గెలుపొందింది. మూడవ మ్యాచ్‌లో ఎస్ఈకె, ఆర్ఆర్ పోటీ పడగా ఎస్ఈకే 28 పరుగుల భారీ విజయం సాధించింది. మొదటి మ్యాచ్‌కు టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి.జి.శ్రీనివాస్‌శర్మ చేతుల మీదుగా మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్ అందించగా, రెండవ మ్యాచ్‌కు టీపీసీసీ కార్యదర్శి చౌదరి సుప్రభాతరావు, మూడవ మ్యాచ్‌కు ఆర్గనైజర్ వెన్నెల కిరణ్ చేతుల మీదుగా మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) మెదక్ జిల్లా సంయుక్త కార్యదర్శి మర్కు నగేష్ సగర. రామాయంపేట ప్రెస్ క్లబ్ జేఏసీ అధ్యక్షుడు బసన్నపల్లి మల్లేశం యాదవ్, ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు పుట్టి రాజు, మున్సిపల్ కౌన్సిలర్‌లు దేమే యాదగిరి, సుందర్‌సింగ్, పార్టీ నాయకులు అల్లాడి వెంకటి, చింతల స్వామి, పోచమ్మల అశ్విని శ్రీనివాస్, డాక్టర్ సతీష్‌తో పాటు పలువురు

## అందంగా శోభిల్లుతున్న ముక్తాపూర్ పాఠశాల

**నాగల్‌గిద్ద, జనవరి 9, ప్రభాతవార్త:**
మండలంలోని ముక్టపూర్ ప్రాథమిక పాఠశాలను అందంగా ముస్తాబు చేశారు. పాఠశాల ఆవరణను పరిశుభ్రంగా చేయడంతో పాటు పాఠశాల గదులను రంగురంగులతో అందంగా అలంకరించి తీరు తీరు బొమ్మలను గోడలపై చిత్రీకరించారు. పాఠశాలను చేస్తే ఔరా అనిపించేలా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాఠశాలను దేవాలయంగా మార్చేశారు. పాఠశాలలో విద్యను అందుకుంటున్న విద్యార్థులు ప్రత్యేక ఆసక్తితో పాఠశాలకు చేరుకుని విద్యను ఆర్జిస్తున్నారు. గత 6మాసాల్లో పాఠశాల రూపురేఖలు మారిపోయి జిగేలుమనేలా తీర్చిదిద్దడంలో పాఠశాల బాధ్యులు సఫలీకృతులయ్యారు. 20వేల రూపాయలతో సిసి కెమెరాల ఏర్పాటు, ఫర్నిచర్, 18వేల రూపాయలతో విద్యార్థులకు ఆకట్టుకునేలా అహ్లాదంగా ఉండేలా గోడలపై రంగురంగుల చిత్రాలతో, వర్ణమాల, ఎక్కాలు, అల్ఫాబిట్స్ చార్ట్‌లను చిత్రీకరించి విద్యార్థులకు ఉపయోగపడేలా చేసిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాబుశెట్టి, ఉపాధ్యాయులు లింగమేశ్వర్, సంగమేశ్వర్, శేరికా రమేష్‌లను ముక్టాపూర్ గ్రామస్తులు, యువకులు, విద్యార్థులు అభినందిస్తూ కృతజ్ఞతలు తెలుపుతున్నారు. మండలంలోని ఆయా గ్రామాల్లోని పాఠశాలలకు ముక్టాపూర్ పాఠశాల ఆదర్శంగా నిలుస్తుందని చెప్పడం అతిశయోక్తికాదు.

## బిజెపి మండల అధ్యక్షుల నియామకం

**జహీరాబాద్, జనవరి 9, ప్రభాతవార్త:**
జహీరాబాద్ నియోజకవర్గంలోని ఆయా మండలాలకు భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులను, జిల్లా కౌన్సిలర్లను గురువారం ఎన్నుకున్నారు. నియోజకవర్గంలోని కోహీర్ మండలానికి అధ్యక్షులుగా టి విశ్వనాథ్, జిల్లా కౌన్సిల్‌గా ఆర్ జనార్ధన్, జహీరాబాద్ రూరల్ మండల అధ్యక్షులుగా మర్పల్లి గొల్ల దుర్గయ్య, జిల్లా కౌన్సిల్‌గా విశ్వనాథ్ యాదవ్, జహీరాబాద్ పట్టణ అధ్యక్షులుగా పూల సంతోష్, జిల్లా కౌన్సిల్‌గా ఎం విశ్వనాథ్ స్వామి, జహీరాబాద్ పట్టణ 2 అధ్యక్షులుగా బి రమేష్‌రెడ్డి, జిల్లా కౌన్సిల్‌గా జి బాల్‌రెడ్డి, ఝరాసంగం మండల అధ్యక్షులుగా బంటు విశ్వనాథం, జిల్లా కౌన్సిల్‌గా బి శ్రీనివాస్‌పాటిల్, న్యాల్‌కల్ మండల అధ్యక్షులుగా గంగ్వార్ మల్లేశం, జిల్లా కౌన్సిల్ సభ్యులుగా ఓంకార్ యాదవ్‌లను నియమించారు. ఇదిలా ఉండగా మొగుడంపల్లి మండలానికి ఇంత వరకు ఎవరిని అధ్యక్షులుగా, జిల్లా కౌన్సిల్ సభ్యులుగా నియమించలేదు.

## వేదపాఠశాలల్లో బిసిలకు రిజర్వేషన్?

**రామాయంపేట, జనవరి 9, ప్రభాతవార్త :**
దేశంలోని అన్నిరాష్ట్రాలలో ఉన్న ప్రధానమైన టెంపుల్‌లలో బిసి వర్గాలకు కూడా ప్రాతినిధ్యం కల్పించాలని బిసి సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు మెట్టు గంగారం డిమాండ్‌చేశారు. దేవాలయాల్లో నియమిస్తున్న పంతులు పోస్టులతోపాటు అన్నిరకాల నియమాకాలకు బిసిలకు 60శాతం రిజర్వేషన్లు కల్పించాలని, పోటీపరీక్షలలో బిసిలకు అవకాశం కల్పించాలని కోరారు.

## జాతీయస్థాయికి ఎంపికైన విద్యార్థిని ప్రాజెక్టు



జడ్చర్ల శాసనసభ్యులు అనిరుద్‌రెడ్డి చేతులమీదుగా బహుమతిని అందుకుంటున్న దృశ్యం

**మెదక్ మున్సిపాలిటీ, జనవరి 9 ప్రభాతవార్త:**
ఈనెల 7నుండి 9వ తేదీవరకు మహబూబ్‌నగర్ జడ్చర్లలోని ఎస్‌వీకేఎం పాఠశాలలో జరిగిన రాష్ట్ర స్థాయి ఇన్‌స్పైర్ ప్రదర్శనలో మెదక్ తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థిని సంజన శ్రీ రూపొందించిన ప్రాజెక్టు జాతీయ స్థాయికి ఎంపికైందని, రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో మూడు ప్రాజెక్టులు దక్షిణ భారత స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైనట్లు జిల్లా విద్యాధికారి ప్రొఫెసర్ రాధాకిషన్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డిలు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శివచైతన్య, జెడ్పీహెచ్ఎస్ లింగాయపల్లి, చీకోడ్, యుమన్, గీత హైస్కూల్ మెదక్, అంజన్శ్రీ, గీతా హైస్కూల్ మంబోజిపల్లి, వీరితో పాటు గీత హైస్కూల్ తూప్రాన్‌కు చెందిన అఫీఫా ఫాతిమా రాష్ట్రస్థాయిలో ద్వితీయ బహుమతిని పొందినట్లు వారు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జడ్చర్ల శాసనసభ్యులు అనిరుద్ రెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందుకోవడం జరిగింది. ఇదేస్ఫూర్తితో జాతీయ స్థాయిలో, దక్షిణ భారత స్థాయిలో రాణించి జిల్లాకు మంచి గుర్తింపు తేవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్‌లు అభినందనలు తెలియజేశారు. దక్షిణ భారత స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన ఈ నెల 20 నుండి 25వ తేదీ వరకు పాండిచ్చేరిలో జరుగుతుందని వారు తెలియజేశారు.

## విద్యార్థులకు విజ్ఞాన వినోద విహారయాత్ర



విద్యార్థులతో మాజీ ఎంపీపీ స్వరూప నరేందర్‌రెడ్డి

**వెల్దుర్తి, జనవరి 9 ప్రభాతవార్త:**
మానేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులను విజ్ఞాన వినోద విహారయాత్రలో భాగంగా రెండు రోజుల పర్యటనలో మొదటి రోజు నాగార్జున సాగర్, మ్యూజియం, ఆచార్య నాగార్జునకొండ, లాంచీ ప్రయాణం, రెండవ రోజు హైదరాబాద్‌లో చార్మినార్, మక్కా మసీద్, సాలార్ జంగ్ మ్యూజియం, బిర్లా మందిర్, నక్షత్రశాల, ఎన్టీఆర్ గార్డెన్ సందర్శించడం జరిగింది. ఈ విజ్ఞాన వినోద విహారయాత్రలో విద్యార్థులు ఈ రెండు రోజుల పర్యటనలో ఆహ్లాదంగా, ఆనందంగా గడపడంతోపాటు విజ్ఞానాన్ని పొందామని విద్యార్థులు తెలిపారు. ఈవిహారయాత్రకు మాజీ ఎంపీపీ స్వరూప నరేందం రెడ్డి ఆర్థిక సహాయం అందజేశారు. ఎన్టీఆర్ గార్డెన్‌లో కలిసి విద్యార్థులను ఆత్మీయంగా పలకరించి విహారయాత్ర విశేషాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ స్వరూప నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు విహారయాత్రల వెళ్లి విజ్ఞానాన్ని సంపాదించుకోవాలని అన్నారు. విద్యార్థులు విజ్ఞానం కొరకు జరిపే ఏ కార్యక్రమానికైనా ఎల్లప్పుడూ తన వంతు సహాయ సహకారాలు ఉంటాయాని తెలిపారు.

## మండల బిజెపి అధ్యక్షుడిగా బండపోసానిపల్లి గ్రామవాసి




పడిగె బాబును సన్మానిస్తున్న దృశ్యం

**వెల్దుర్తి, జనవరి 9 ప్రభాతవార్త:**
వెల్దుర్తి మండల బిజెపి అధ్యక్షులుగా బండపోసానిపల్లి గ్రామానికి చెందిన పడిగె బాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం జిల్లా కేంద్రమైన మెదక్ పట్టణంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో మెదక్ జిల్లా ఎన్నికల ఇన్‌ఛార్జి చంద్రయ్య, జిల్లా పార్టీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**జగదేవ్‌పూర్, జనవరి 9 (ప్రభాతవార్త):**
జగదేవ్‌పూర్ మండలం దౌలాపూర్ గ్రామానికి చెందిన కొలిపాక రవి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకుడు చిలుకూరు మహేందర్‌రెడ్డి గురువారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట కేశమైన మహేందర్ యాదవ్, దేశెట్టి భాస్కర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు భక్తిభావంతో ఉండాలి

**-శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి**

**కొల్చారం, జనవరి 9, ప్రభాతవార్త:**
ప్రతి ఒక్కరూ భక్తిభావంతో ఉండాలని రంగంపేట పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ మాధవానందసరస్వతిస్వామి అన్నారు. గురువారం మండలకేంద్రమైన కొల్చారంగ్రామంలో ఆధ్యాత్మికభక్తుడు జూలకంటి సంగమేశ్వర్, సంధ్య దంపతులు వారి స్వగృహంలో సత్యనారాయణ స్వామి వ్రతం, అలాగే ప్రత్యేక పూజలు స్థానిక పురోహితులు శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో స్వామి వారి సూచన మేరకు పాద పూజకు ముందు వేద బ్రాహ్మణుల చేత 11 సార్లు రుద్ర పఠనం నిర్వహించారు. అనంతరం రంగంపేట పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి వారికి సంగమేశ్వర్, సంధ్య దంపతులు ఇరువురు స్వామివారికి పాద పూజ నిర్వహించారు. ఈ సంద్భంగా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామి వారి ఆశీస్సులు తీసుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం భక్తులు అన్న వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు, స్వామి వారి శిష్య బృందం, తదితరులున్నారు.

## నర్సాపూర్ ఫైర్‌స్టేషన్‌కు నూతన ఫైర్ ఇంజన్ వాహనం

**నర్సాపూర్ జనవరి 9. ప్రభాతవార్త :**
నర్సాపూర్ పట్టణంలోని ఫైర్ స్టేషన్ లో ఒక ఫైర్ ఇంజన్ వాహనం ఉండగా మరొకటి నూతనంగా ఫైర్ ఇంజన్ వాహనం మంజూరు అయ్యింది. కాగా ఫైర్ ఇంజన్ వాహనాన్ని ఫైర్‌స్టేషన్‌కు తీసుకురావడం జరిగింది. దీంతో నర్సాపూర్ ఫైర్‌స్టేషన్‌లో రెండు ఫైర్ ఇంజన్ వాహనాలు ఉండడంతో ఎక్కడ ఏ అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే వెళ్లి అగ్ని ప్రమాదాన్ని అరికట్టడం జరుగుతుందని ఫైర్ స్టేషన్ సిబ్బంది తెలిపారు. ఈ మేరకు ప్రజలు సైతం ఎక్కడ ఏ అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే ఫైర్ స్టేషన్ నెంబర్ కు ఫోన్ చేసి సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు. ఈ మేరకు ఈ ఫైర్ స్టేషన్ లో ఫైర్ స్టేషన్ ఆఫీసర్ తో పాటు ఫైర్ స్టేషన్ సిబ్బంది సరిపడా ఉన్నారని తెలిపారు. ఈ మేరకు ప్రజలు సద్వినియోగం చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఈకార్యక్రమంలో ఫైర్‌స్టేషన్ సిబ్బంది తదితరులున్నారు.

## ముదిరాజులు రాజకీయంగా ఎదగాలి

**నర్సాపూర్ జనవరి 9. ప్రభాతవార్త:**
ముదిరాజ్ కులస్తులు రాజకీయంగా ఎదగాలని ముదిరాజ్ సంఘం నర్సాపూర్ తాలూకా అధ్యక్షులు దిగంబర్ ముదిరాజ్ ముదిరాజ్ అన్నారు. గురువారం నర్సాపూర్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముదిరాజ్ కులస్థులు అత్యధిక జనాభా ఉన్న రాజకీయాల్లో ప్రాధాన్యత లేదన్నారు. ముదిరాజ్ కులస్తులు రాజకీయంగా ఎదగక పోవడానికి కారణం ఆర్థికంగా లేకపోవడమేనని అన్నారు. ముందుగా ముదిరాజులు పిల్లలు చదువులో ప్రావీణ్యం సాధించి ఉన్నత చదువులు చదివి, ఉద్యోగాలు పొందడంలో రిజర్వేషన్లను సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అంతేగాక ముదిరాజ్ కులస్తులందరూ ఐకమత్యమై కలిసి ఉంటే అన్నిరంగాల్లో ముందుండే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఈ మేరకు మనం ముదిరాజ్ లమంతా ఐక్యమై రాజకీయాలను శాసించే స్థాయికి ఎదగాలని దిగంబర్‌ముదిరాజ్ కోరారు. ఈ మేరకు గ్రామాల్లో అత్యధిక జనాభా కలిగిన ముదిరాజులను ఏకం చేయడానికి సమావేశాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ముదిరాజుల అందరం ఒక్కతాటిపై నిలచి రాజకీయాల్లో రాణించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నర్సాపూర్ తాలూకా అధ్యక్షులు దిగంబర్ ముదిరాజ్‌తోపాటు ఎల్లం ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ విద్యార్థులకు అందనున్న విజ్ఞానం



గ్రంథాలయాల ఏర్పాటుకు అందజేసే పుస్తకాలను చూపుతున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్

**గజ్వేల్, జనవరి 9 (ప్రభాతవార్త):**
ప్రభుత్వ పాఠశాలల్లో గ్రంథాలయాల ఏర్పాటుకు టివైఆర్ ఫౌండేషన్ ముందుకు రావడం ప్రశంసనీయమని ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్ పేర్కొన్నారు. గురువారం గజ్వేల్ పట్టణంలోని టివైఆర్ గార్డెన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రముఖ న్యాయవాది తలకొక్కుల రాజు రాష్ట్ర, జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు తెచ్చుకున్నట్లు తెలిపారు. మారుతున్న పరిస్థితుల్లో సత్తా చాటే విద్యార్థులకే భవిష్యత్తు ఉండగా ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటుచేస్తున్న లైబ్రరీల ద్వారా విద్యతో పాటు పోటీ పరీక్షల్లో సైతం నైపుణ్యత ప్రదర్శించి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఆకాంక్షించారు. టివైఆర్ ఫౌండేషన్ చైర్మన్ రాజు చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో లైబ్రరీల ఏర్పాటుకు గానూ బీరువాలు, పాఠ్య పుస్తకాలతో పాటు విద్యార్థులకు అవసరమయ్యే సామాగ్రిని అందజేయడం అభినందనీయమన్నారు. టివైఆర్ ఫౌండేషన్ చైర్మన్ రాజు మాట్లాడుతూ చిన్నతనంలో పడిన కష్టాలు నేటితరం యువత, విద్యార్థులు పడకుండా ఉండాలన్నదే తన లక్ష్యమన్నారు. పేద విద్యార్థులకు తమ సంపూర్ణ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. అనంతరం 13 ప్రభుత్వ పాఠశాలలకు, యువజన సంఘాలకు ఎమ్మెల్సీ యాదవరెడ్డి, గ్రంథాలయ సంస్థ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ రియాజ్ చేతులమీదుగా లైబ్రరీ మెటీరియల్, పుస్తకాలు, బీరువాలను అందజేశారు. ఇదిలా ఉండగా విజ్ఞాన దర్శిని ఫౌండర్ అధ్యక్షుడు రమేష్, రాష్ట్ర నాయకులు ఆదం రాజు, కార్యవర్గ సభ్యులు మంద ప్రశాంత్, కొత్తపల్లి ప్రశాంత్ బృందం నిర్వహించిన ప్రదర్శనలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జకియొద్దీన్, టివైఆర్ ఫౌండేషన్ వైస్ చైర్మన్ ప్రభావతి, కార్యదర్శులు రాహుల్, రోహిత్, వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సామాజిక కార్యకర్తలు విజయలక్ష్మి, సత్యనారాయణ, రామచంద్రం, రమేష్, సాదక్‌పాషా, రమణాకర్, శివసాగర్, ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అనాథబాలిక వైద్యానికి చైర్మన్ ఆర్థికసహాయం

**రామచంద్రాపురం, జనవరి 9, ప్రభాతవార్త:**
రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని శ్రీనివాస్‌నగర్ కాలనీలో నివాసం ఉంటున్న అనాథబాలిక గీత (12) (తల్లిదండ్రులు లేరు) తలసేమియా వ్యాధిలో అవస్థలు పడుతున్నట్లు తెలుసుకున్న ఎకె ఫౌండేషన్ చైర్మన్ షేఖ్ అబ్దుల్‌ఖదీర్ తనవంతుగా గురువారం ఆర్థికసహాయం అందచేశారు. మానవతాదృక్పథంతో అనాథబాలిక వైద్యచికిత్సకు ఆర్థిక సహాయం అందచేసిన షేఖ్ అబ్దుల్‌ఖదీర్‌ను కాలనీవాసులు ప్రత్యేకంగా అభినందించారు. అనాథకు సేవాకార్యక్రమాలు అందించడం ఆనందంగా ఉందని షేఖ్ అబ్దుల్‌ఖదీర్ ఆనందం వ్యక్తంచేశారు.

## రోడ్డు ప్రమాదంలో వృద్ధుడి మృతి

**రామాయంపేట, జనవరి 9, ప్రభాతవార్త :**
రామాయంపేట మండలం అక్కన్నపేట రైల్వే స్టేషన్ రోడ్డు శివాలయం వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. కామారెడ్డి జిల్లా రతాల రామరెడ్డి గ్రామానికి చెందిన దండబోయిన నారాయణ(59) ముదిరాజ్ అక్కన్నపేటలో వాచ్‌మెన్‌గా పని చేస్తున్నాడు. కాగా బుధవారం రాత్రి 7 గంటల సమయంలో రోడ్డు వెంట నడుచుకుంటూ వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగిందని తెలిపారు. మృతున్ని వెనుక వైపు నుంచి వస్తున్న గుర్తుతెలియిన ద్విచక్ర వాహనం ఢీకొట్టడంతో నారాయణ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రామాయంపేట మార్చురికి తరలించినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని విచారణ చేస్తున్నట్లు రామాయంపేట ఎస్ఐ బాలరాజు తెలిపారు.


మాట్లాడుతున్న సంపత్‌రెడ్డి

## కెటిఆర్‌పై అక్రమ కేసులు బనాయించడం అప్రజాస్వామికం

### బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కొండం సంపత్‌రెడ్డి

**సిద్దిపేట అర్బన్, జనవరి 9, ప్రభాతవార్త :** బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కెటిఆర్‌పై అక్రమ కేసులు బనాయించడం అప్రజాస్వామికమని బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కొండం సంపత్‌రెడ్డి అన్నారు. సిద్దిపేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కెటిఆర్ వెంట లాయర్ విచారణకు హాజరైతే నష్టమేమి లేదన్నారు. కెటిఆర్ పై నమోదు చేసిన కేసులో ఏమి లేదని సిబిఐ మాజీ జాయింట్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ ప్రెస్‌నోట్ రిలీజ్ చేశారని తెలిపారు. కాంగ్రెస్ సర్కారు బిఆర్ఎస్ నేతలపై తప్పుడు కేసులు బనాయించడం మానుకొని రాజ్యాంగ బద్ధంగా పాలన సాగించాలన్నారు. సమావేశంలో నాయకులు సతీష్, ప్రభాకర్‌రెడ్డి, మోహిజ్, భానుచందర్‌గౌడ్, సయ్యద్, కుమార్ పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు అండగా రేవంత్‌రెడ్డి సర్కారు

### కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు

**సిద్దిపేట అర్బన్, జనవరి 9, ప్రభాతవార్త :** పేద విద్యార్థులకు కాంగ్రెస్ సర్కారు, సిఎం రేవంత్‌రెడ్డి అండగా నిలుస్తున్నారని ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎం.డి.ఇమామ్(అత్తు) అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలలో భాగంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీలలో డిగ్రీ కళాశాలకుచెందిన ఎన్‌సిసి విద్యార్థులు పాల్గొని ముగ్గులువేసి పలు సమస్యలను నియోజకవర్గ ఇన్‌చార్జి పూజల హరికృష్ణ, పట్టణ అధ్యక్షుడు అత్తు దృష్టికి తీసుకొచ్చారు. జనవరి 26న నిర్వహించే పరేడ్‌లో భాగంగా అవసరమైనా పరికరాలు, సామాగ్రి లేకపోవడంతో పాల్గొన లేకపోతున్నామని ఎన్‌సిసి విద్యార్థులు తెలపడంతో వెంటనే ఆయన స్పందించి తనవంతుగా రూ.10 వేల విరాళం అందిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఎవైనా సమస్యలు ఉంటే పక్కనబెట్టి క్రమశిక్షణ, పట్టుదలతో చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. ఎన్‌సీసీ విద్యార్థులు రూ.10 వేల విరాళం ప్రకటించిన ఎం.డి.ఇమామ్(అత్తు)కు కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రామాల అభివృద్ధే సర్కారు ధ్యేయం


సిసి రోడ్డు పనులను ప్రారంభిస్తున్న దృశ్యం

**బెజ్జంకి, జనవరి 9, ప్రభాతవార్త :** మండల పరిధిలోని పెరకబండ గ్రామంలో ఎంజిఎన్ఆర్ఈజిఎస్ నిధులతో చేపట్టిన నూతన సిసి రోడ్డు పనులను గురువారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, మండల అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్‌రెడ్డి, ఎఎంసి వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధియే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. గ్రామాల్లో అన్ని రకాల సౌకర్యాలు కల్పించడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో పని చేస్తుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కర్రావుల సందీప్, శానగొండ శరత్, ఎం.డి.జహంగీర్, తిరుపతి, వడ్లూరు పర్శరాములు, కోరుకొప్పుల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠ ద్వార దర్శనానికి పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి : హరికృష్ణ


వైకుంఠ ద్వార దర్శనం ఏర్పాట్లను పరిశీలిస్తున్న దృశ్యం

**సిద్దిపేట అర్బన్, జనవరి 9, ప్రభాతవార్త :** సిద్దిపేట జిల్లా కేంద్రంలోని మోహినిపుర శ్రీ పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ఈనెల 10న నిర్వహించే ముక్కోటి ఏకాదశి ఉత్తర వైకుంఠ ద్వార దర్శనం ఏర్పాట్లను సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పూజల హరికృష్ణ అధికారులతో కలిసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఆలయ అధికారులను కోరారు. ఉత్తర వైకుంఠ ద్వార దర్శనానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తారని పకడ్బంధీగా ఏర్పాట్లు చేయాలని కోరారు. ఆయన వెంట పార్టీ నాయకులు ముద్దం లక్ష్మీ, పూజల గోపికృష్ణ, రాజిరెడ్డి, శ్రీనివాస్, జనార్ధన్‌రెడ్డి, అంజిరెడ్డి, నవీన్ తదితరులు ఉన్నారు.

## క్రీడలను ప్రోత్సహిస్తున్న ప్రధాని మోడీ


క్రీడాకారులతో మాట్లాడుతున్న నిర్వాహకులు

**హుస్నాబాద్ టౌన్, జనవరి 9, ప్రభాతవార్త :** దేశంలో ప్రధాని మోడీ విద్యతోపాటు క్రీడల్ని ప్రోత్సహిస్తున్నారని వాజ్‌పేయి యూత్ అసోసియేషన్ నిర్వాహకులు బత్తుల శంకర్‌బాబు అన్నారు. గురువారం పట్టణంలోని మినీ స్టేడియంలో మై భారత్ ఎన్వైకె సిద్దిపేట వారి సహకారంతో తాలూకా క్రీడలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కబడ్డి పోటీలో హుస్నాబాద్ మైనార్టీ పాఠశాల విద్యార్థులు విజయం సాధించగా షటిల్ డబుల్స్‌లో గంగిశెట్టి అఖిల్ వాలీబాల్ పోటీలలో గోవర్ధనగిరి టీంలు విజయం సాధించాయి. ఈ సందర్భంగా విజయం సాధించిన క్రీడాకారులతో పాటు నేడు(శుక్రవారం) ఉదయం నిర్వహించే రన్నింగ్ పోటీలలో గెలుపొందే క్రీడాకారులకు ఒకేసారి బహుమతుల ప్రదానం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చిట్టిగోపాల్‌రెడ్డి, గాదాసు రాంప్రసాద్, రాజేందర్, శ్రీనివాస్, నరేష్, నవీన్, రామ్, కుమారస్వామి, ప్రశాంత్, యాదగిరి, ఎంఫైర్లు జాల శ్రీనివాస్, శ్రావణ్‌రెడ్డి, విజయ్ తదితరులు ఉన్నారు.

## రైతులకు అందుబాటులో ఎరువులు : ఎవో

**ధూళిమిట్ట, జనవరి 9, ప్రభాతవార్త :**
రైతులకు రబీ సీజన్‌కు కావాల్సిన ఎరువులు అందుబాటులో సిద్దంగా ఉంచడం జరిగిందని ఏవో బి.రామకృష్ణ తెలిపారు. గురువారం మద్దూరు ప్రాథమిక సహకార సంఘం సొసైటిని సందర్శించి మాట్లాడుతూ ఈ యాసంగి మండల వ్యాప్తంగా 8,530 ఎకరాల్లో వరి సాగు జరుగుతుందని అంచనా వేయడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మద్దూరు అగ్రోస్ రైతు సేవ కేంద్రం మర్మాములలో రైతులకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఫిబ్రవరి మాసంలో కూడా అదనంగా 100 మెట్రిక్ టన్నుల యూరియా కోసం ప్రణాళిక సిద్దం చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ అధికారులు ఉపేందర్, విజయ్ రైతులు పాల్గొన్నారు.

# గాయపరుస్తున్న వీధి కుక్కలు..!

### -ప్రభుత్వ ఆసుపత్రికి బాధితుల క్యూ.. కుక్క కాటులో జిల్లాలో మొదటి స్థానం



**పెద్ద శంకరంపేట, జనవరి 8 ప్రభాతవార్త:**
మండలంలో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. మూడు నెలలుగా వీటి బెడద తీవ్రమైంది. ఇళ్లల్లోంచి వీధుల్లోకి రావాలన్నా భయం..చిన్న పిల్లలను పనిమీద బయటకు పంపాలన్నా భయమే.. చిన్నారులు ఇంటిముందు ఆడుకోవాలన్న ఆందోళన తప్పడంలేదు. ఇప్పటికే మండలంలో అధిక సంఖ్యలో ప్రజలు కుక్కకాటుకు గురయ్యారు. ఏ కుక్క ఎటునుంచి వచ్చి కరుస్తుందో అన్నట్లు వీటి సంఖ్య పెరుగుతూ వస్తోంది. వీధికుక్కల దాడుల విషయంలో జిల్లాలోనే పెద్దశంకరంపేట మండలం మొదటి స్థానంలో ఉందని చెప్పడం ఆందోళన కలిగిస్తుంది. వీధి కుక్కలను నియంత్రించేందుకు అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. పలు గ్రామాల్లో, ప్రాంతాల్లో మనుషులపై కుక్కలు దాడిచేసి గాయపరుస్తున్న నేపథ్యంలో ఎప్పుడు ఏ కుక్క ఎక్కడి నుంచి వచ్చి కరుస్తుందో అన్న భయంతో పిల్లలు, వృద్ధులు రోడ్ల పైకి వచ్చేందుకే జంకుతున్నారు. ఈ నేపథ్యంలో రోడ్లపై పిల్లలు తిరగకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకుంటున్న పరిస్థితులు ఏర్పడ్డాయని స్థానికులు ఆందోళన చెందుతున్నారు.

**అధికమవుతున్న కుక్క కాట్లు..**

మూడు నెలలుగా పెద్దశంకరంపేట మండలంలో నమోదవుతున్న కుక్క కాటు విషయంలో జిల్లాలోనే మొదటి స్థానంలో ఉన్నట్లు తెలుస్తోంది. మండలంలో ప్రతి నెల కుక్కకాటు బాధితుల సంఖ్య పెరుగుతూ వస్తుంది. ప్రభుత్వ ఆసుపత్రిలో నమోదైన లెక్కల ప్రకారం గత సంవత్సరం నవంబర్‌లో 27 మంది, డిసెంబర్‌లో 31 మంది, జనవరిలో ఇప్పటి వరకు ఎనిమిది మంది కుక్క కాటు వల్ల చికిత్సలు తీసుకున్నట్లు తెలుస్తుంది. వీధికుక్కల నియంత్రణకు ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## సంగారెడ్డి జిల్లాలో బిజెపి నూతన మండల అధ్యక్షుల నియామకం

**సంగారెడ్డి మున్సిపాలిటీ జనవరి 9, ప్రభాతవార్త:** సంగారెడ్డి జిల్లాలోని వివిద మండల బిజెపిపార్టీ అధ్యక్షులు, పార్టీజిల్లా కౌన్సిల్ సభ్యుల ఎన్నికల ఫలితాలను గురువారం సంగారెడ్డి జిల్లా సంస్థాగత ఎన్నికల అధికారి బిజెపి రాష్ట్ర కోశాధికారి బి. శాంతి కుమార్ ఒక ప్రకటనలో ప్రకటించారు. ఈ నియామకాలు తక్షణమే అమల్లోకి వస్తాయని అన్నారు. అధ్యక్షుడి పేరు జిల్లా వర్గం జిల్లా కౌన్సిల్ సభ్యుడి పేర్లు వరుసగా... ఈ విధంగా ఉన్నాయి. 1 సంగారెడ్డి గ్రామీణం ఆర్.హర్షవర్ధన్‌రెడ్డి. జిల్లా కౌన్సిల్ సభ్యుడు, పాపయ్య, 2 సదాశివపేట్ గ్రామీణం కరణం ఆదిత్య జిల్లా కౌన్సిల్ సభ్యుడు ధర్జీ సుధాకర్, 3 సదాశివపేట్ పట్టణం ఓడెల రాజేశ్వరి (మహిళా) జిల్లా కౌన్సిల్ సభ్యుడు కె. శ్రీనివాస్, 4 కొండపూర్ పి. శ్రీకాంత్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యుడు యంరాజేందర్ రెడ్డి, పటాన్ చెరువు, 5 భారతినగర్ 111 డివిజన్ కె. రజిని (మహిళా), జిల్లా కౌన్సిల్ సభ్యుడుఎస్. సందారెడ్డి, 6 రామచంద్రపురం 112 డివిజన్ నల్లగండ్ల సర్సింగ్ గౌడ్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు,యం. బలరాం. 7 పటాచెరువు 113 డివిజన్ నడిపి ఆనంద్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యుడు నరేష్ కుమార్. 8 అమిన్పూర్2 ఈర్ల రాజుముదిరాజ్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు అంజి రెడ్డి 9 తెల్లాపూర్ బి.రాంబాబుగౌడ్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు ఎస్.బి.వి. ప్రవీణ్, 10 బొల్లారం కె.ఆనంద్ కృష్ణరెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యుడు టి. రవీందర్రెడ్డి, 11.కోహీర్ టి. వైద్యనాథ్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు ఆర్. జనార్ధన్. 12 జహీరాబాద్ గ్రామీణం మర్పల్లి గొల్ల దుర్గయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యుడు యం. విశ్వనాథ్‌యాదవ్, జహీరాబాద్ 1.పూల సంతోష్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు ఎం.విశ్వనాథ్ స్వామి, 14 జహీరాబాద్2.బి. రమేష్‌రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యుడు జి.బాల్ రెడ్డి.15 ఝరసంగం బంటు విశ్వనాథ్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు బి. శ్రీనివాస్ పాటిల్.16 న్యాల్కల్ గంగ్వార్ మల్లేష్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు ఓంకార్ యాదవ్.17 వట్పల్లి కంచర్ల అశోక్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు మహిపాల్ రెడ్డి.18 రాయ్ కోడ్ కె.నాగరాజ్ జిల్లా కౌన్సిల్ సభ్యుడు గొల్ల మల్లేశం.19 చౌటకూర్ నిరుడి ప్రవీణ్ కుమార్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు కలాలి సురేష్ గౌడ్, 20 నారాయణ్ ఖేడ్ పట్టణం జి.రాజశేఖర్‌గౌడ్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు విజయ్ షెట్కర్‌లు ఎన్నికయ్యారని సంగారెడ్డి జిల్లా సంస్థాగత ఎన్నికల అధికారి బిజెపి రాష్ట్ర కోశాధికారి శాంతి కుమార్ తెలిపారు.

## కాపాల గ్రామపంచాయతీని సందర్శించిన డిపిఓ


కాసాట గ్రామ పంచాయతీ రికార్డులను పరిశీలిస్తున్న డిపిఓ సాయిబాబా

**హత్నూర, జనవరి 9, ప్రభాతవార్త:** హత్నూర మండలం కాసాట గ్రామ పంచాయతీని జిల్లా పంచాయతీ అధికారి సాయిబాబా గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహిస్తున్న నర్సరీ, పల్లె ప్రకృతి వనం లను సందర్శించారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శికి పలు సూచనలు చేశారు. జిల్లా పంచాయతీ అధికారి సాయిబాబా తో పాటు హత్నూర మండల ఎంపీ ఓ ఎం డి యూసుఫ్. పంచాయతీ కార్యదర్శి నవీన్ రెడ్డిలు ఉన్నారు.

## కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కుల పంపిణీ

**జోగిపేట జనవరి, 9 ప్రభాతవార్త:** అందోల్ మండలానికి సంబంధించిన కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులను లబ్దిదారులకు అందజేసారు. గురువారం రోజు జోగిపేటలోని తహశీల్దార్ కార్యలయంలో మండలానికి చెందిన లబ్దిదారులకు జోగిపేట మార్కెట్ కమటి చైర్మెన్ జగన్‌మోహన్‌రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ గూడెం మల్లయ్య, ఆధ్వర్యంలో అందజేసారు. ఈ కార్యక్రమంలో తాహశీల్దార్ విష్ణుసాగర్, డిప్యూటి తాహశీల్దార్ మధుకర్‌రెడ్డి, కౌన్సిలర్లు నాగరాజు, డాకురి శంకర్, చంద్రనాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్లోల్ల ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొనారు .

## పలుగుమీది నల్లపోచమ్మ దేవస్థానం నూతన పాలక కమిటీ ప్రమాణ స్వీకారం

**హత్నూర జనవరి 9, ప్రభాతవార్త:** హత్నూర మండలం షేర్‌ఖాన్‌పల్లి గ్రామ పరిధిలోని పలుగుమీది నల్ల పోచమ్మ దేవస్థానం నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమం గురువారం జరిగింది. చైర్మన్‌గా పి.మల్లగౌడ్, ధర్మకర్తలుగా సిహెచ్ దశరథ్ కె.లక్ష్మణ్ గౌడ్ జి.శంకరయ్య కె.స్వరూప కె.స్వామి, ఎం.శ్రీకాంత్ దేవస్థాన అర్చకుడు ఎక్స్ అఫిషియోమెంబర్‌గా ప్రమాణ స్వీకారం చేశారు ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్. మరియు దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎం దేవనాదం. గ్రామస్తులు గ్రామ నాయకులు పాల్గొన్నారు.


పమాణస్వీకారం చేస్తున్న నూతన పాలకవర్గం

## సేవా దృక్పథం ఎంతో గొప్పది : డిఇవో

**నంగునూర్, జనవరి 9, ప్రభాతవార్త:** సేవా దృక్పథం ఎంతో గొప్పదని జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్లంకి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని నర్మెట ప్రాథమిక పాఠశాలలో ప్రముఖ లోహిత్‌సాయి హాస్పిటల్ ప్రొ॥ డాక్టర్ అమిర్‌శెట్టి భాస్కర్ సహకారంతో విద్యార్థులకు రూ.30 వేల విలువ చేసే క్రీడ దుస్తులను పంపిణీ చేసి మాట్లాడారు. విద్యార్థుల భవిష్యత్తు తరగతి గదిలో రూపుదిద్దుకుంటుందన్నారు. విద్యా ద్వారానే సమాజంలో ప్రతి ఒక్కరికి ఆత్మ గౌరవం పెరుగుతుందన్నారు. ప్రొ॥ డాక్టర్ అమిర్‌శెట్టి భాస్కర్ మాట్లాడుతూ పేదరికం చదువులకు అడ్డురాదన్నారు. తాను ప్రభుత్వ పాఠశాలలో చదువుకుని మంచి డాక్టర్‌ను అయ్యాయనని గుర్తు చేశారు. పాఠశాలలో చదువుతున్న 60 మంది విద్యార్థులకు ఉచితంగా రూ.30 వేల విలువ చేసే క్రీడ దుస్తులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. భవిష్యత్‌లో మరిన్ని సేవ కార్యక్రమాలు చేపడుతామన్నారు. కార్యక్రమంలో ఎంఈవో దేశిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి సురేష్‌కుమార్, హెచ్ఎం మనీష్‌కుమార్, మాజీ ప్రజాప్రతినిధులు అజిత్, శ్రీనివాస్, కూతురు రాజిరెడ్డి, తిరుపతిరెడ్డి, శేఖర్ పాల్గొన్నారు.

## రైతు భరోసా రూ.12వేల నిర్ణయం అభినందనీయం

### -కాంగ్రెస్ పార్టీ నాయకురాలు సారికశ్రీనివాస్‌రెడ్డి

**గజ్వేల్, జనవరి 9 ప్రభాతవార్త :** రైతు భరోసా కింద పెట్టుబడి సహాయం ఎకరానికి ఏడాదికి రూ.12వేలు ఇవ్వాలని తీసుకున్న నిర్ణయం అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు ఊడెం సారిక శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం గజ్వేల్ పట్టణంలో మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఏడాదికి ఎకరానికి రూ.10వేలు మాత్రమే ఇచ్చేదని, కాంగ్రెస్ ప్రభుత్వం జనవరి 26 నుండి ఏడాదికి రూ.12వేలు ఇచ్చేందుకు నిర్ణయం తీసుకుందన్నారు. గత ప్రభుత్వంలో రైతుబంధు పేరిట గుట్టలకు, రోడ్లకు, ఇళ్ల స్థలాలకు, రియల్ ఎస్టేట్ వెంచర్లకు, సాగుకు వినియోగంలేని భూములకు ఇచ్చి రాష్ట్ర ఖజానా దోచుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. అన్నదాతలతో పాటు భూమిలేని వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ.12వేలు ఇచ్చేందుకు సిఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం కార్యాచరణ రూపొందించి నిర్ణయం తీసుకోవడం హర్షించే విషయమన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడం ఖాయమన్నారు.

## పేద మహిళ వివాహానికి రూ. 6 లక్షల ఆర్థిక సహాయం



పేద మహిళ వివాహానికి రూ. 6 లక్షల విరాళం అందచేస్తున్న సుధీర్

**జహీరాబాద్, జనవరి 9, ప్రభాతవార్త:** నమ్మకంగా పని చేస్తూ కుటుంబ సభ్యుడిగా మారిన బషీర్ కుమార్తె వివాహానికి యజమాని కుమారుడు 6లక్షల ఆర్థిక సహాయాన్ని గురువారం అందచేశారు. పట్టణంలోని రాచన్నపేటలో నివాసం ఉంటున్న వట్టం అనసూయ ప్రభాకర్‌గుప్త పట్టణంతో కొన్ని సంవత్సరాలుగా వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వ్యాపారంలో పట్టణంలోని హమాలి కాలనీకి చెందిన బషీర్ గుమాస్తాగా సేవలు అందిస్తూ కుటుంబానికి నమ్మకస్తుడిగా మారాడు. ప్రభాకర్‌గుప్త కుమారుడు సుధీర్‌గుప్తా విదేశాల్లో ఉద్యోగం చేసుకుంటున్నాడు. తండ్రి వద్ద నమ్మకంగా కొన్ని సంవత్సరాలుగా సేవలు అందిస్తున్న బషీర్ కుమార్తె హర్షబేగం వివాహం నిశ్చయమయిందని, బషీర్ ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉందని తెలుసుకున్న సుధీర్‌గుప్తా బషీర్ కుటుంబానికి 6 లక్షలరూపాయల చెక్కును మైత్రి మహిళా డెవలప్‌మెంట్ సొసైటీ ద్వార అందచేశారు. చెక్కును అందుకున్న బషీర్ కుటుంబ సభ్యుల కండ్లు ఆనంద బాష్పాలతో తడిసిపోయాయి. ఈ సందర్భంగా నామా రవికిరణ్ మాట్లాడుతూ సమాజంలో ఆర్థికంగా స్థిరపడిన వారు ఆపదలో, అవసరమున్న పేదలకు ఆర్థికంగా సహాయం చేయాలని, సహాయంతో కలిగే ఆనందం వర్ణించలేమన్నారు. మనం చేసే మంచి పని శాశ్వతంగా గుర్తుండిపోతుందని పేర్కొన్నారు. ఆర్థిక సహాయం అందుకున్న బషీర్ సతీమణి పుల్లి బి, కుమార్తె హర్షబేగంలు యజమాని కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రభాకర్ సతీమణి అనసూయ, నామ సుబ్రద్రమ్మ ట్రస్ట్ మెమోరియల్ అధ్యక్షులు నామా రవికిరణ్, మైత్రి మహిళా డెవలప్‌మెంట్ సొసైటీ అధ్యక్షురాలు అన్నపూర్ణ తదితరులు ఉన్నారు.

## ఘనంగా ఫాతిమాషేక్ జయంతి

**గజ్వేల్ టౌన్, జనవరి 9 (ప్రభాతవార్త):** భారతదేశం మొదటి ముస్లిం ఉపాధ్యాయురాలు ఫాతిమాషేక్ 194వ జయంతిని గురువారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధి సంగాపూర్ గ్రామంలోని జెహెచ్ఆర్ ఉన్నత పాఠశాలలో డిబిఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండస్వామి, డిబిఎఫ్ మండల అధ్యక్షుడు ఊశగారి చంద్రం, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.


ఫాతిమాషేక్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

# నేడు వైకుంఠ ద్వార దర్శనం

### ముస్తాబైన వేంకటేశ్వరాలయం

**సిద్దిపేట ప్రభాతవార్త ప్రతినిధి :**
సిద్దిపేట జిల్లా కేంద్రంలోని మోహినిపురా వేంకటేశ్వరాలయం ఈనెల 10న వైకుంఠ ద్వార దర్శనానికి ముస్తాబైంది. ప్రతి ఏటా అంగరంగ వైభవంగా వైకుంఠ ద్వార దర్శనం నిర్వహిస్తారు. ఏటా సుమారు లక్ష మందికి పైగా భక్తులు వైకుంఠ ద్వార దర్శనం చేసుకుంటారు. ఈ సందర్భంగా రంగు రంగుల విద్యుత్ దీపాలతో ఆలయాన్ని అందంగా అలంకరించారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. భక్తుల కోసం బ్యారికేడ్లతో క్యూ లైన్లను ఏర్పాటుచేశారు. శ్రీవైష్ణవ సాంప్రదాయంలో పవిత్ర మాసంగా భావించే ధనుర్మాసంలో వైకుంఠ ఏకాదశి వస్తుంది. లోకకళ్యాణార్థం వైకుంఠ నాథునితోపాటు ముక్కోటి దేవతలు భక్తులకు దర్శనమివ్వడానికి వస్తారని ఇతిహాసాలు చెబుతున్నాయి. ఈ ఒక్క రోజు మాత్రమే దేవాలయ ఉత్తర ద్వారం గుండా భక్తులు ఆలయంలోకివెళ్లి స్వామిని దర్శించుకుంటారు. ఈ ద్వారంగుండా వెళ్లడం ద్వారా భక్తుల కోరికలు నెరవేరుతాయని నమ్మకం.

**ప్రత్యేక ఏర్పాట్లు...**

వైకుంఠ ఏకాదశి రోజున ఈ నెల 10న న శుక్రవారం ఉదయం 4 గంటలకు అలివేలు మంగ సహిత శ్రీ వెంకటేశ్వరస్వామి ఉత్సవ విగ్రహాలను ప్రత్యేక పల్లకిలో ఊరేగించి పల్లకి సేవ నిర్వహిస్తారు. దేవుని పల్లకి సేవ ఉత్సవ ద్వారం గుండా వెళ్లిన తర్వాత భక్తుల దర్శనానికి అనుమతిస్తారు. ఉదయం 4 నుంచి రాత్రి 10 గంటల వరకు ద్వార దర్శనానికి అనుమతించనున్నారు. శుక్రవారం తెల్లవారుజామున్నే భక్తుల రాక మొదలవుతుంది. భక్తులకు శీఘ్రదర్శనం కలగడానికి 5 క్యూలైన్‌లు ఏర్పాటు చేసి వలంటీర్లను ఏర్పాటు చేశారు. వివిఐపి, విఐపిలకు క్యూలైన్లను ఏర్పాటు చేశారు. ముందు జాగ్రత్త చర్యగా పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేశారు.


విద్యుద్దీపాలతో ముస్తాబైన వెంకటేశ్వరాలయం


మాట్లాడుతున్న హుస్నాబాద్ సిఐ కోంద్ర శ్రీనివాస్

## అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి : సిఐ

**అక్కన్నపేట, జనవరి 9, ప్రభాతవార్త :** అపరిచిత వ్యక్తుల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని హుస్నాబాద్ సిఐ కోంద్ర శ్రీనివాస్ అన్నారు. గురువారం మండలంలోని గౌరవెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు షీటీమ్ ఆధ్వర్యంలో సైబర్ నేరాలు, గుడ్‌టచ్, బ్యాడ్‌టచ్, ఈవిటీజింగ్, నూతన చట్టాలు, మహిళా చట్టాలు, షీటీమ్, దాని ప్రాముఖ్యత, ఫోక్సో, బాల్య వివాహాలు, పరిణామాలు, సోషల్ మీడియా, సైబర్ సెక్యూరిటీ, మైనర్ డ్రైవింగ్, డయల్ 100, ప్రాముఖ్యతలను గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ శ్రీనివాస్ మాట్లాడుతూ గంజాయి, మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉంటూ క్రమశిక్షణతో ముందుకు సాగాలన్నారు. సమాజంలో ఎవరైనా వేధింపులకు గురవుతే వెంటనే డయల్ 100కు సంప్రదించి పోలీసుల సహకారం తీసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జ్యోతి, ఉపాధ్యాయులు, షీటీమ్ సదయ్య, ప్రశాంతి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రహదారి భద్రత నిబంధనలను పాటించాలి

### వెహికల్ ఇన్‌స్పెక్టర్ క్రిస్టోఫర్



వాహనదారులో ప్రమాణం చేయిస్తున్న వెహికల్ ఇన్‌స్పెక్టర్ క్రిస్టోఫర్

**చేర్యాల, జనవరి 9, ప్రభాతవార్త :** వాహనదారులు రహదారి భద్రతా నిబంధనలు పాటించి సురక్షితంగా గమ్యస్థానాలను చేరుకోవాలని చేర్యాల మోటార్ వెహి కల్ ఇన్‌స్పెక్టర్ క్రిస్టోఫర్ తెలిపారు. గురువారం రహదారి భద్రత మాసోత్స వాలలో భాగంగా వాహనదారులతో ప్రమాణం చేయించి మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడపవద్దని, ద్విచక్రవాహనాలు నడిపే వారు హెల్మెట్ ధరించాలన్నారు. కార్లలో ప్రయాణించే వారు సీటుబెల్టు పెట్టుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జూనియర్‌అసిస్టెంట్ జితేందర్‌రెడ్డి, కానిస్టేబుల్ విక్టోరియా, హోంగార్డ్ నరేష్, కంప్యూటర్ ఆపరేటర్ రాకేష్ ఉన్నారు.

## సిఎం సహాయ నిధి చెక్కు అందజేత

**కొమురవెల్లి, జనవరి 9, ప్రభాతవార్త :** మండల పరిధిలోని తపాస్‌పల్లి గ్రామానికి చెందిన ఎల్ల రామచంద్రం కొద్ది రోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ క్రమంలో సిఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ.31500 చెక్కును గురువారం బాధిత కుటుంబానికి బిఆర్ఎస్ నాయకులు ఏర్పుల మహేష్ అందజేశారు. బాధిత కుటుంబానికి సిఎం సహాయ నిధి చెక్కును మంజూరు చేయించిన మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు. జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సున్నం శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## యువత సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలి: ఎస్ఐ

**చిన్నకోడూరు, జనవరి 9, ప్రభాతవార్త :** యువత చెడు మార్గంలో వెళ్లకుండా సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఎస్ఐ బాలకృష్ణ అన్నారు. మండల పరిధిలోని కిష్టాపూర్ గ్రామానికి చెందిన పసుల రాజ్ కుమార్ కానిస్టేబుల్‌గా ఉద్యోగం సాధించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్‌ను ఎస్ఐ బాలకృష్ణ శాలువాతో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువత కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సేవాదళ్ మండల అధ్యక్షుడు అరుకాల శ్రీకాంత్‌యాదవ్, భానుచందర్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## బిజెపి దుబ్బాక మున్సిపల్ అధ్యక్షుడిగా శ్రీకాంత్‌యాదవ్

**దుబ్బాక, జనవరి 9, ప్రభాతవార్త :** బిజెపి దుబ్బాక మున్సిపల్ అధ్యక్షులుగా దొరగొల్ల శ్రీకాంత్‌యాదవ్‌ను నియమిస్తూ ఆ పార్టీ జిల్లా ఎన్నికల ఇంచార్జి సారంగుల అమర్‌నాథ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా దొరగొల్ల శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ దుబ్బాక మున్సిపాలిటీలో బిజెపి పార్టీని మరింత పటిష్టం చేయడానికి కృషి చేస్తానన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరవేయడమే తన ధ్యేయమన్నారు. తనపై నమ్మకం ఉంచి పదవి అప్పగించిన పదవి రావడానికి సహకరించిన మెదక్ ఎంపి రఘునందన్‌రావు, జిల్లా అధ్యక్షులు మోహన్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంబటి బాలేష్‌గౌడ్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

**బెజ్జంకి, జనవరి 9, ప్రభాతవార్త:** మండల పరిధిలోని గుండారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు తాళ్లపల్లి సంజీవ్ తండ్రి మరణించగా గురువారం బాధిత కుటుంబీకులను ఎఎంసి చైర్మన్ పులి కృష్ణ పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎర్రల రాజు, పర్శరామ్, బండిపల్లి శ్రీనివాస్, సంతోష్ తదితరులు ఉన్నారు.

## రైతులు మృతి చెందితే అంత్యక్రియలకు ప్రభుత్వం రూ. 20 వేలు ఇవ్వాలి

**హుస్నాబాద్ టౌన్, జనవరి 9, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులు చనిపోతే అంత్యక్రియలకు ప్రభుత్వం సహకారం అందించిన విధంగానే రైతులకూ ప్రభుత్వం రూ20వేల సహాయం అందించాలని ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు పొన్నబోయిన శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉద్యోగలతోపాటు రైతులు సమానంగానే ప్రభుత్వానికి సహకారాలు అందిస్తున్నారన్నారు. ఈ విషయంపై ప్రభుత్వం ఆలోచన చేసి ప్రతీ రైతుకు ప్రాథమిక వ్యవసాయ సంఘాలలో పట్టా పాసుపుస్తకాలు కలిగిన ప్రతీ రైతుకు ఇన్సూరెన్స్ కల్పించి అంత్యక్రియలకు సహకారం అందిస్తే రైతు కుటుంబాలను ఆదుకున్నవారవుతారని అన్నారు. ఈ విషయం గురించి ప్రభుత్వం ఆలోచనచేసి అమలు చేయాలన్నారు.

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**గజ్వేల్ టౌన్, జనవరి 9 (ప్రభాతవార్త):** కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎన్‌సి.సంతోష్ గురువారం గజ్వేల్ పట్టణంలోని భారత్ ఖాదీ క్లాత్ స్టోర్‌కు సంబంధించిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విష్ణువర్ధన్‌రెడ్డి, ఆరిఫ్, బ్రాహ్మణపల్లి బిక్షపతి, బాలేష్, సతీష్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మండల అధ్యక్షుడిగా మంకిడి స్వామి

**రాయపోల్ జనవరి 9 ప్రభాతవార్త :** బిజెపి రాయపోల్ మండల అధ్యక్షులుగా మండల పరిధిలోని బేగంపేట గ్రామానికి చెందిన మంకిడి స్వామి నియామకం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాయపోల్ మండలంలో బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. తనని నమ్మి రాయపోల్ మండల బిజెపి పార్టీ అధ్యక్షులుగా నియమించినందుకు మెదక్ ఎంపీ రఘునందన్‌రావుకి, బిజెపి సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు గంగాడి మోహన్‌రెడ్డికి, జిల్లా ఎన్నికల అధికారి, రాష్ట్ర అధికార ప్రతినిధి అమర్నాథ్ సారంగులకు, రాయపోల్ మండల నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.


మెదక్ ఎంపీ రఘునందన్ రావుతో బిజెపి మండల అధ్యక్షుడు మంకిడి స్వామి

# భూములు దక్కేవరకు మా పోరాటం ఆగదు



వెలిమెల శివారులో నిరసన వ్యక్తంచేస్తున్న గిరిజన రైతులు

**రామచంద్రాపురం, జనవరి 9, ప్రభాతవార్త:**
సంగారెడ్డిజిల్లా రామచంద్రాపురం మండలపరిధిలోని తెల్లాపూర్ మున్సిపాలిటీపరిధిలోని వెలిమెలతండ గిరిజన రైతులు తమభూములను తమకు అప్పగించాలని డిమాండ్‌చేస్తూ గురువారం నిరసన వ్యక్తంచేస్తూ ఆందోళనకు పూనుకున్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకోగా, పోలీసులను గిరిజనులు అడ్డుకోవడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఈసందర్భంగా గిరిజన రైతులు మాట్లాడుతూ తండా శివారులో గత 4దశాబ్దాలుగా సాగుచేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని, కొందరు అధికారులు అక్రమార్కులకు వత్తాసుపలుకుతూ కబ్జాకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తంచేశారు. తమకు భూములు కేటాయించాలని కోర్టు ఆదేశాలు జారీ చేసినా అధికారులు తమకు న్యాయం చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తాము సాగు చేసుకుంటున్న భూములను గతంలో అధికారులు ఫెన్సింగ్ వేయించారని, ఇప్పుడు ప్రయివేటు వ్యక్తులకు ఎలా అప్పగిస్తారని రైతులు ప్రశ్నిస్తున్నారు. రైతు పక్షపాతి అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి తమకు న్యాయం చేయాలని వినతి చేశారు. తమకు జరుగుతున్న అన్యాయాన్ని జాతీయ ఎస్టీ కమిషన్ దృష్టికి తీసుకుపోయామన్నారు. అక్రమార్కులు ప్రయివేటు సెక్యూరిటీ (బౌన్సర్లు), పోలీసులతో తమను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆందోళన చెందారు. తమ భూములు తమకు దక్కేవరకు న్యాయ పోరాటం చేస్తామని గిరిజన రైతులు స్పష్టం చేశారు.

# మోతిమాత జాతర పోస్టర్ ఆవిష్కరణ



మోతిమాత జాతర వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఆలయకమిటీఈ బాధ్యులు

**జహీరాబాద్, జనవరి 9, ప్రభాతవార్త:**
ఈనెల 12,13 తారీఖులతో ఘనంగా నిర్వహించే నియోజకవర్గంలోని మొగుడంపల్లి మండలం ఉప్పర్‌పల్లి తండాలోని మోతిమాత జాతర ఉత్సవాలను పురస్కరించుకుని గురువారం ఆలయ కమిటి బాధ్యులు వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి బాధ్యులు మాట్లాడుతూ జాతరకు తెలంగాణతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి గిరిజనులు లక్షల సంఖ్యలో చేరుకుని మోతిమాతను దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారని, భక్తుల సౌకర్యార్థం తగు ఏర్పాట్లు పూర్తి చేయనున్నామన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటి అధ్యక్షులు కేషుసింగ్ రాథోడ్, ప్రధాన కార్యదర్శి పవన్ రాథోడ్, టిబేస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ తులసీరామ్ రాథోడ్, కిషన్ పూజారి, ఆలయ కమిటి ఉపాధ్యక్షులు నారాయణ జాదవ్, రాంశెట్టి, గోపాల్ బానోత్, దేవిదాస్ జాదవ్, చందా జాదవ్, చంద్రు రాథోడ్, సూరనాథ్, గోపాల్, రాజు, కిషన్, శంకర్, ధర్మ నాయక్, భిక్కు, దామ్లా, పాండు పవార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన ఫ్రెండ్స్ క్రికెట్ టోర్నమెంట్



ఫ్రెండ్స్ క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

**ఝరాసంగం, జనవరి 9, ప్రభాతవార్త:**
మండలపరిధిలోని సిద్దాపూర్‌లో గురువారం ఫ్రెండ్స్ 11 క్రికెట్ టౌర్నమెంట్ క్రీడాకారుల ఆనందోత్సవాలు, యువకుల కేరింతల మధ్య ఘనంగా ప్రారంభం అయ్యాయి. టోర్నీ విజేత జట్టుకు 50వేలు, రన్నర్ జట్టుకు 25వేల రూపాయలు అందించే టౌర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎంపిటిసి సభ్యులు, షేఖ్ హఫీజ్, మాజీ సర్పంచ్ సంగారెడ్డి, బద్రారెడ్డి, టోర్నీ నిర్వాహకులు మోయిజ్, శ్రీనాథ్, సలీం, దత్తు, రాంరెడ్డి, హుస్సేన్, క్రీడాకరులు, ఆయా గ్రామాల యువకులు పాల్గొన్నారు.

# మోడల్ పాఠశాలల ధరఖాస్తులకు అవకాశం

**నాగల్‌గిద్ద, జనవరి 9, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని మోర్గి గ్రామంలోని మోడల్ పాఠశాలలో 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యను అందుకునేందుకు విద్యార్థులు ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపల్ సువర్ణ తెలిపారు. ఫిబ్రవరి 25వ తారీఖు వరకు ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకోవాలని సువర్ణ సూచించారు. విద్యార్థులు రెండు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో పాటు ఆధార్‌కార్డులు తీసుకుని ధరఖాస్తు చేసుకోవాలన్నారు.

# గర్భకోశ వ్యాధులు సోకకుండా చర్యలు తీసుకోవాలి



రైతులకు మందులను పంపిణీ చేస్తున్న పశువైద్యాధికారులు

**పాపన్నపేట, జనవరి 9, ప్రభాతవార్త:**
పాడి పశువులకు గర్భకోశ వ్యాధులు సోకుండా రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా పశుసంవర్థక శాఖ అధికారి డాక్టర్ వెంటకయ్య సూచించారు. గురువారం మండల పరిధిలోని పొడిచన్‌పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన పశువైద్య శిబిరాన్ని వెంకటయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకటయ్య మాట్లాడుతూ దూడలకు నట్టల నివారణ మందులు తాగించడం వల్ల లేగ దూడలు ఎదుగుతాయన్నారు. కార్యక్రమంలో జిల్లా పశుగణాభివృద్ధి సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా కార్యనిర్వాహణాధికారి డాక్టర్ రాంజీ, పాపన్నపేట, కొడపాక, హవేలి ఘనపూర్ పశువైద్యాధికారులు డాక్టర్‌లు సౌమ్య, ప్రవీణ్, నిస్సు జన్సి, జూనియర్ వెటర్నరీ అధికారి సతీష్‌కుమార్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# తప్పు చేయకపోతే కెటిఆర్‌కు భయమెందుకు

**-దేశంలోనే బిజెపి అతిపెద్ద ప్రజాస్వామిక పార్టీ**
**-రాష్ట్రంలో అవినీతి పాలన తప్ప అభివృద్ధి శూన్యం**
**-బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి అమర్‌నాథ్**



విలేకరులతో మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి అమర్‌నాథ్

**సిద్దిపేట రూరల్, జనవరి 9, ప్రభాతవార్త:**
దేశంలోనే బిజెపి అతిపెద్ద ప్రజాస్వామిక పార్టీ అని ఆపార్టీ రాష్ట్ర అధికారప్రతినిధి అమర్‌నాథ్ అన్నారు. జిల్లాకేంద్రంలోని పార్టీకార్యాలయంలో గురువారం జిల్లా అధ్యక్షులు గంగాడి మోహన్‌రెడ్డితో కలిసి జిల్లాలోని 21మండలాల నూతనపార్టీ అధ్యక్షులను ప్రకటించారు. ఈసందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రాథమిక సభ్యుడి నుంచి ఆల్ ఇండియా ప్రెసిడెంట్ వరకు ఎన్నికల ద్వారానే వారిని ఎన్నుకోవడం బిజెపి సంప్రదాయమన్నారు. జిల్లాలోని మిగిలిపోయిన మండలాల అధ్యక్షులపేర్లను రెండోదశలో ప్రకటించడం జరుగుతుందన్నారు. ఫార్ములా ఈరేస్ కేసులో మాజీ మంత్రి కెటిఆర్ నిస్సిగ్గుగా మాట్లాడుతున్నారని ఆయన మండిపడ్డారు. కెటిఆర్‌పై ఈడి కేసు నమోదుచేసిన తర్వాతనే భయపడుతున్నారని, తప్పు చేయకపోతే భయమెందుకని ప్రశ్నించారు. 10యేండ్లు పరిపాలించిన బిఆర్ఎస్ రాష్ట్రాన్ని అప్పులకుప్పగా చేసిందన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి పాలనలో అవినీతి తప్ప అభివృద్ధి శూన్యమని ఆరోపించారు. సిఎం రేవంత్‌రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చినహామీలను అమలు చేయడంలో రేవంత్‌రెడ్డి సర్కారు పూర్తిగా విఫలమైందన్నారు. రేవంత్‌రెడ్డి సర్కారు రైతులకు ఏమాత్రం అన్యాయం చేసినా బిజెపి అండగా నిలబడి పోరాటం చేస్తుందన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు సొప్పదండి విద్యాసాగర్, విభీషణ్‌రెడ్డి, గోనె మార్కండేయులు, కుడిక్యాల రాములు, ప్రసాద్, సునీల్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి వైకుంఠపురానికి పాదయాత్ర



సంగారెడ్డి వైకుంఠపురానికి చౌటకూరు నుంచి భక్తుల పాదయాత్ర

**చౌటకూరు, జనవరి 9, ప్రభాతవార్త:**
వైకుంఠ ఏకాదశి (ముక్కోటి) పర్వదినాన్ని పురస్కరించుకుని మండల కేంద్రమైన చౌటకూరు నుంచి జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలోని శ్రీ మహాలక్ష్మి గోదాసమేత శ్రీ విరాట్ వెంకటేశ్వరస్వామి దివ్యక్షేత్రం (శ్రీ వైకుంఠపురం)కు గురువారం భక్తులు పాదయాత్రగా పయనమయ్యారు. గ్రామంలోని శ్రీ అన్నపూర్ణ కాశీవిశ్వేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులు స్వామివారిని స్మరిస్తుండగా మాజీ సిడిసి చైర్మన్ భూంరెడ్డి సుభాష్‌రెడ్డి జెండా ఊపగా పాదయాత్రను ఆరంభించారు. పాదయాత్ర మండలంలోని సరాఫ్‌పల్లి, సుల్తాన్‌పూర్, కోర్పోలు, ఉప్పరిగూడెం, బద్రిగూడెం, శేరిరాంరెడ్డి గూడెం, శివంపేట, చక్రియాల తదితర గ్రామాల గుండా కొనసాగగా ఆయా గ్రామాల్లో భక్తులు పాదయాత్రను సాదరంగా స్వాగతం పలికారు. బలరామ కృష్ణుల ఉత్సవ విగ్రహాలను ఊరేగించారు. సంగారెడ్డి-నాందేడ్ అకోలా 161వ జాతీయ రహదారి పొడువున పాదయాత్రను ఘనంగా స్వాగతం పలికారు. పాదయాత్రీలకు సుల్తాన్‌పూర్‌లో భక్తులు అరటి పండ్లను అందచేశారు. శివంపేటలో అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించారు. ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం చౌటకూరులోని పురాతన శ్రీ అన్నపూర్ణ కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయం నుంచి గాండ్ల శ్రీనివాస్, పల్లె ప్రభు కుమార్ గౌడ్‌ల ఆధ్వర్యంలో భక్తులు 20 కిలో మీటర్ల మేర పాదయాత్రగా ఆలయానికి చేరుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించడం గత 5 సంవత్సరాలుగా నిర్వహిస్తూ వస్తున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు నత్తి దశరథ్, మాజీ సర్పంచ్ జనార్ధన్, నాయకులు పార్కల రాంరెడ్డి, సుధాకర్‌గౌడ్, గాండ్ల శ్రీనివాస్, పల్లె ప్రభుకుమార్‌గౌడ్, మల్లికార్జున్‌గౌడ్, గోవర్ధన్, మల్లప్ప, జనార్ధన్‌గౌడ్, వర్కల రమేష్, ముకుందం ముదిరాజ్, కొల్కూరి మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాద క్షతగాత్రులకు క్యాష్‌లెస్ చికిత్స

**-బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు బాలాజీ**

**రామచంద్రాపురం, జనవరి 9, ప్రభాతవార్త:**
రోడ్డు ప్రమాదాలకు గురైన క్షతగాత్రులు క్యాష్‌లెస్ చికిత్స అందుకునేలా పతకాన్ని అమలు చేస్తున్నట్లు కేంద్ర ఉపరితల రవాణాశాఖ మంత్రి నితిన్‌గడ్కరి వెల్లడించినట్లు శ్రీ బాలాజీ ఫౌండేషన్ చైర్మన్, భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బలరాం గురువారం తెలిపారు. గురువారం బలరాం స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ రోడ్డు ప్రమాదానికి గురైన వ్యక్తికి గరిష్టంగా 1.50లక్షల రూపాయల వరకు క్యాష్‌లెస్ చికిత్స అందుకునేలా కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం పట్ల బలరాం ఆనందం వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాదం జరిగిన మొదటి 7 రోజుల్లోపు చికిత్సలు అందుకోవాల్సి ఉంటుందన్నారు. పేదల కొరకు అమలు చేస్తున్న పథకాన్ని అమలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వానికి మంత్రి నితిన్ గడ్కారికి బలరాం ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

# మొదటిజీతంతో విద్యార్థులకు స్టడీమెటీరియల్

**న్యాల్‌కల్, జనవరి 9, ప్రభాతవార్త:**
మండలపరిధిలోని రేజింతల్ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న రెడ్డి మానస ఉపాధ్యాయురాలు 2024లో ఉపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరించారు. జనవరిమాసంలో ఉపాధ్యాయురాలు రెడ్డిమానస మొదటి జీతం అందుకోవడంతో తన మొదటిజీతంలోని 4వేల రూపాయలతో విద్యార్థులకు నోటుపుస్తకాలు, స్టడీమెటీరియల్‌లను కొనుగోలుచేసి గురువారం పాఠశాల ఆవరణలో విద్యార్థులకు పంపిణీచేశారు. కార్యక్రమంలో ఎంఈఓ మారుతి రాథోడ్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రాజ్‌కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గురునాథ్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సఫియాసుల్తానా, ఉపాధ్యాయులు వెంకట్‌రెడ్డి, శ్రీకాంత్, పాండయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

# మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దు



మాట్లాడుతున్న మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ విజయలక్ష్మి

**-మెదక్ ఎంవిఐ విజయలక్ష్మి**

**సంగారెడ్డి బ్యూరో, జనవరి 9, ప్రభాతవార్త:**
అతివేగం, నిర్లక్ష్యం, ర్యాష్ డ్రైవింగ్‌ను నివారించాలని డ్రైవర్‌లకు మెదక్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ విజయలక్ష్మి సూచించారు. గురువారం రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా మెదక్ జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో భారీ వాహనాలు (లారీ), డీసీఎం, ఆటో డ్రైవర్‌లతో రోడ్డు భద్రతా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎంవీఐ విజయలక్ష్మి మాట్లాడుతూ ఇతర రోడ్డు వినియోగదారుల భద్రతను నిర్ధారిస్తూ సురక్షితంగా వాహనాలు నడపాలని కోరారు. మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని తల్లి దండ్రులకు సూచించారు. వారికి వాహనాలు ఇవ్వడం వల్ల ఇష్టారీతిన నడపడంతో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. దానికి తల్లిదండ్రులు బాధ్యత వహించాలని తెలిపారు. వాహనాన్ని నడిపే ప్రతి ఒక్కరూ సీటు బెల్టు ధరించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని ఆమె ఈ సందర్భంగా కోరారు. కార్యక్రమంలో ఏఎంవీఐ శ్రీనివాస్ రావు, ఏఎంవీఐ శ్రీలేఖ, ఏవో భానుప్రకాష్, రిటైర్డ్ ఎంవీఐ గణేష్, సిబ్బంది సందీప్, సంతోష్, శ్రావణి, రవాణా కార్యాలయ సిబ్బంది, డ్రైవర్‌లు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శుల మండలకమిటీ



పంచాయతీ కార్యదర్శుల మండల నూతనకమిటీ దృశ్యం

**న్యాల్‌కల్, జనవరి 9, ప్రభాతవార్త:**
మండలకేంద్రమైన న్యాల్‌కల్‌లోని మండలపరిషత్ కార్యాలయంలో గురువారం మండలపంచాయతీ కార్యదర్శులకమిటీని మండల అభివృద్ధి అధికారి కవలాస్ రాజశేఖర్, ఎంపిఓ సురేష్‌ల సమక్షంలో ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షులుగా జి.గోవర్ధన్, ఉపాధ్యక్షులుగా టి.మల్లేశం, ప్రధానకార్యదర్శిగా సి.ధనరాజ్, మహిళా ఉపాధ్యక్షురాలిగా రేణుక, కోశాధికారిగా అరుణజ్యోతి, సంయుక్తకార్యదర్శిగా రజినీకాంత్, మూల్య, గౌరవ అధ్యక్షులుగా చంద్రశేఖర్, ఆర్గనైజింగ్‌సెక్రటరీగా సంతోష్, ప్రచారకార్యదర్శిగా కిషన్‌రెడ్డి, ఇసి సభ్యులుగా ఎ.తిరుపతి, బి.ప్రతాప్‌రెడ్డి, సిజజైసింగ్, డి.మల్లికార్జున్, ఈ.నర్సింలులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# ఉర్సు ఉత్సవాలు

**చిన్నశంకరంపేట, జనవరి 9, ప్రభాతవార్త:**
ప్రతి సంవత్సరం అంబాజీపేటలో నిర్వహించే ఉర్సు ఉత్సవాలు ఈనెల 11న జరుపనున్నట్లు ఉత్సవకమిటీ సభ్యులు తెలిపారు. పెద్ద గుట్ట సయ్యద్ షాదుల్లా హుస్సేనీ బాబా దర్గా ఉర్సు ఉత్సవాలు జరుపనున్నట్లు వారు తెలిపారు. 51వ దర్గా ఉత్సవాలలో ప్రజలందరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# ఏకాగ్రతతో ఏదైనా సాధించగలం



గీతం విద్యార్థులకు ఉద్బోధించిన స్పిక్ మాకే వ్యవస్థాపకుడు డాక్టర్ కిరణ్‌సేథ్

**పటాన్‌చెరు, జనవరి 9, ప్రభాతవార్త:**
ఏకాగ్రతతో సాధనచేస్తే ఎటువంటి లక్ష్యాలనైనా సులువుగా సాధించవచ్చునని, మనకు వారసత్వంగా సంక్రమించిన ఉచ్ఛ్వాసనిశ్వాస పద్ధతులను రోజువారీ, అంతరాయంలేకుండా ఆచరించాలని స్పిక్ మాకే వ్యవస్థాపకుడు, ఐఐటీఢిల్లీ పూర్వ ఆచార్యుడు డాక్టర్ కిరణ్‌సేథ్ గీతంవిద్యార్థులకు ఉద్బోధించారు. డైరెక్టరేట్ ఆఫ్ స్టూడెంట్ లైఫ్ ఆధ్వర్యంలో 'వారసత్వ ప్రతిధ్వనుల్లోపై గురువారం జ్ఞానోదయ ప్రసంగం చేశారు. ఆధునిక అభ్యాస, పరిశోధనా పద్ధతులను ఏకీకృతంచేస్తూ పూర్వీకులు వారసత్వంగా ఇచ్చిన జ్ఞానసంపదను అర్థం చేసుకోవడం, విలువైనదిగాభావించడం ప్రాముఖ్యతను తెలిపారు. పాశ్చాత్య పరిశోధనా పద్ధతుల పట్ల సమతుల్య దృక్పథం ప్రాముఖ్యతను వివరిస్తూ, మనదేశం ప్రపంచానికి అందించే లోతైన వారసత్వాన్ని కూడా గుర్తిస్తూనే, మనం పశ్చిమదేశాలలోని ఉత్తమైన వాటిని నేర్చుకోవాలని డాక్టర్ కిరణ్‌సేథ్ హితవు పలికారు. అనంతకుమారస్వామిజ్ఞానాన్ని ఆధారంగా చేసుకుని, భారతదేశ గొప్ప సాంస్కృతిక వారసత్వం పట్ల ప్రస్తుతం ప్రశంస లేకపోవడంపై విచారం వెలిబుచ్చారు. మనవారసత్వం ఔచిత్యాన్ని గురించి ఆలోచించడానికి విద్యార్థులు సమయాన్ని కేటాయించాలని, సాంస్కృతిక మూలాల నుంచి విడిపోవడానికి దారితీసే ఆచారాలపై అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు. ఒత్తిడి, ఆందోళన పెరుగుతున్న ఈప్రపంచంలో, డాక్టర్‌సేథ్ ఏకాగ్రత, బుద్ధిని పెంపొందించడానికి ఆచరణాత్మక శ్వాస వ్యాయామాలను (ఉచ్ఛ్వాస, నిశ్వాసాలు) సాధన చేయించారు. ఏకాగ్రతసాధనను రోజువారీ ఆచరించే సరళమైన. పద్ధతి అని తెలిపారు.

# వ్యక్తిత్వవికాసంపై విద్యార్థులకు అవగాహన



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఇంపాక్ట్ శిక్షకులు గాయత్రి

**ఝరాసంగం, జనవరి 9, ప్రభాతవార్త:**
మండలపరిధిలోని కుప్పానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గురువారం ఇంపాక్ట్ శిక్షకులు గాయత్రి, జూనియర్ కళాశాల లెక్చరర్ పట్లోళ్ల సంగీతపాటిల్‌లు వ్యక్తిత్వ వికాసంపై మోటివేషన్ చేశారు. ఈసందర్భంగా గాయత్రి, సంగీతపాటిల్‌లు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులను పెద్దలను గౌరవించాలని, క్రమశిక్షణతో రోజును గడపాలని సూచించారు. తమ లక్ష్యాలను నిర్దేశించుకుని అందుకు అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా ఇష్టంతో పనులు చేసుకోవాలన్నారు. సమయపాలన విధిగా పాటించాలన్నారు. విద్యార్థులు సెల్ ఫోన్‌లకు దూరంగా ఉండాలని సూచించారు. చెడు వ్యసనాలకు అందకుండా ఉండాలన్నారు. క్రమశిక్షణతో ముందుకుసాగితే ఉన్నత శిఖరాలకు చేరుకోవడం తథ్యమన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.ప్రసాదర్, శ్రీగాయత్రి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బి.శాంతకుమార్, ఉపాధ్యాయులు నర్సింహారెడ్డి, కరుణాకర్ రావు, రమేష్, ఇమాన్యుయల్, అనిత, రాధిక, జయశ్రీ, సుగుణ, కరుణ, జ్యోతి, ఉత్తమ్‌కౌర్, గ్రామ ప్రముఖులు.జి నర్సింలు, పి.సిద్ధన్న పాటిల్, విద్యార్థులు పాల్గొన్నారు.

# పారాలీగల్ వాలంటీర్‌లుగా దరఖాస్తుల ఆహ్వానం

**సంగారెడ్డి బ్యూరో, జనవరి 9, ప్రభాతవార్త:**
జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికారసంస్థ ఆదేశాలు, సూచనలమేరకు జిల్లా న్యాయ సేవాధికారసంస్థ, మెదక్‌జిల్లానందు పారాలీగల్ వాలంటీర్ లుగా సేవలు అందించుటకు దరఖాస్తులు ఆహ్వానించడం జరిగిందని జిల్లా న్యాయ సేవాధికారసంస్థ చైర్‌పర్సన్, జిల్లా ప్రధానన్యాయమూర్తి గురువారం ఒకప్రకటనలో కోరారు. ఆదాయం కోసం చూడకుండా స్వచ్ఛందంగా తమ సేవలను అందించే మనస్తత్వం కలిగి, సమాజసేవ దృక్పథం కలిగి ఉండి ఆసక్తి కలిగినవారు తమ బయోడేటా ఫామ్‌ను నింపి, దానితోపాటుగా సంబంధిత సర్టిఫికెట్‌లను జిల్లా న్యాయ సేవాధికారసంస్థ, మెదక్‌లో ఈనెల 24వ తేదీ సాయంత్రం 5గంటల వరకు తమ దరఖాస్తులను అందజేయవలసిందిగా కోరారు. అర్హతలు- 10వ తరగతి విద్యార్హత కలిగి ఉండాలని, లేదా చదవడం, రాయడం వచ్చి ఉండాలన్నారు. మెదక్‌జిల్లా నివాసితులై ఉండాలని, టీచర్స్, రిటైర్డ్ టీచర్స్, రిటైర్డ్ గవర్నమెంట్ సర్వెంట్స్, సీనియర్ సిటిజన్స్, ఎంఎస్‌డబ్ల్యూ విద్యార్థులు, అంగన్వాడీ కార్యకర్తలు, డాక్టర్స్, ఫిజిషియన్స్, విద్యార్థులు, లా విద్యార్థులు, రాజకీయేతర వ్యక్తులు, సేవ ఆధారిత ఎన్‌జీవోలు, క్లబ్స్, మహిళాసంఘ కార్యకర్తలు జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ పిఎల్‌వోలుగా గుర్తించబడటానికి సరిపోతారని తెలిపారు. ఎంపిక, పదవీకాలం.. పిఎల్‌వోలు డిఎల్‌ఎస్‌ఏ ద్వారా ఏర్పాటుచేయబడిన కమిటీద్వారా ఎంపికచేయబడతారని, ఒక సంవత్సరం పాటు, డిఎల్‌ఎస్ఏ చైర్‌పర్సన్ అభీష్టానుసారం పునరుద్ధరణ/కొనసాగింపుకు లోబడి ఉంటారని వివరించారు.

# తిరుమల ఘటనపై మోహీద్‌పటేల్ దిగ్భ్రాంతి

**నారాయణఖేడ్ టౌన్, జనవరి 9, ప్రభాతవార్త:**
ఆంధ్రప్రదేశ్‌లోని తిరుమలక్షేత్రంలో వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని స్వామివారిని దర్శించుకునేందుకు దర్శనం టోకెన్ల కొరకు ఏర్పాటు చేసిన కౌంటర్ల వద్ద జరిగిన తొక్కిసలాటపై నారాయణఖేడ్ ఎంఐఎం అధ్యక్షులు, న్యాయవాది మోహీద్ పటేల్ గురువారం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. తిరుమలలో జరిగినఘటనలో పలువురు భక్తుల ప్రాణాలు కోల్పోవడం కలిచివేసిందని విచారం వ్యక్తంచేశారు. గాయపడిన భక్తులకు మెరుగైనవైద్యం అందేలా ప్రభుత్వం చర్యలుతీసుకోవాలని సూచించారు. మృతిచెందిన భక్తుల కుటుంబసభ్యులకు సానుభూతి ప్రకటించారు. మునుముందు ఆలయానికి దైవదర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా తగుచర్యలు తీసుకోవాలని ఏపి ప్రభుత్వానికి మోహీద్ పటేల్ వినతి చేశారు.

# అయ్యప్పస్వాముల గణపతిహోమం

**శివ్వంపేట, జనవరి 9, ప్రభాతవార్త:**
శివ్వంపేట మండలంలోని దొంతిగ్రామంలో గురువారం దొంతి సన్నిధానంస్వాములు అయ్యప్పస్వామి మాలధారులు భాస్కర్‌రెడ్డిగురుస్వామి ఆధ్వర్యంలో గణపతిహోమం ప్రత్యేకపూజ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈకార్యక్రమంలో రాజుగురుస్వామి, వెంకటేష్‌గురుస్వామి, ప్రకాష్‌గంటస్వామి, ప్రవీణ్‌గంటస్వామి, శ్రావణ్‌గంటస్వామి, రమేష్‌కత్తిస్వామి పాల్గొన్నారు.

# ఎవరూలేని అమ్మకు అంత్యక్రియలు నిర్వహించిన ఫౌండేషన్

**అంత్యక్రియలకు ఆర్థిక సహాయం చేసిన పృథ్వీరాజు**

**పటాన్‌చెరు, జనవరి 9, ప్రభాతవార్త:**
పటాన్‌చెరుమండలం బానూర్‌గ్రామానికి సమీపంలో ఆరునెలల క్రితం గుర్తుతెలియని వృద్ధురాలు సుమారు(80సం) బస్టాండ్ వద్ద తిరుగుతూ కనిపించారు. వృద్ధురాలు(అమ్మ) రోడ్డుసమీపంలో పడుకున్నప్పుడు కాలి మీద గుర్తుతెలియని టూవీలర్‌వాహనం వెళ్లడంతో కాలుకు తీవ్రగాయం అయ్యింది. ఎటువంటి వైద్యం అందకుండానే చాలారోజులు జీవించింది. జంగయ్య అనే గ్రామస్థుడు మానవతాహృదయంతో ముందుకువచ్చి, అమ్మను పటాన్‌చెరు ఇంద్రేశంవద్ద ఉన్న వృద్ధాశ్రమంలో చేర్పించారు. ఆ వృద్ధాశ్రమ నిర్వాహకులు ఆమెకు వైద్యచికిత్స అందించి, కావాల్సిన అన్నిసౌకర్యాలు అందించారు. ఆరునెలలపాటు అమ్మ (వృద్ధురాలు) ఆశ్రమంలో ఆరోగ్యసంరక్షణతో బతికారు. అకస్మాత్తుగా ఈరోజు ఉదయం అమ్మ తుదిశ్వాసవిడిచారు. ఈవిషయంతెలిసిన లీదీళి ఫౌండేషన్ సభ్యులు, స్థానికయువకులు లీదీళి ఫౌండేషన్ అధ్యక్షుడు మధు, జంగయ్య, వాసు, పుల్లారెడ్డి కలిసి మానవీయతకు నిలువెత్తు ఉదాహరణగా ఆమె అంత్యక్రియలు నిర్వహించారు. లీదీళి ఫౌండేషన్ సమాజ సేవలో విశేషపాత్ర పోషిస్తూ, సేవాభావాన్ని ప్రోత్సహిస్తోంది.

# మనస్తాపంతో రైతు ఆత్మహత్య

**నర్సాపూర్ రూరల్, జనవరి 9, ప్రభాతవార్త:**
మనస్తాపంతో రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలపరిధిలో తుజాల్‌పూర్ గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. నర్సాపూర్ ఎస్ఐ లింగం తెలిపిన వివరాలప్రకారం, తుజాల్‌పూర్ గ్రామానికిచెందిన రైతు యాదగిరి (52), తనకున్న రెండెకరాల భూమిలో కొన్నినెలల క్రితం ఫౌల్ట్రి షెడ్డును నిర్మించాడు. ఆఫౌల్ట్రి నిర్మాణానికి యాదగిరి కొంత అప్పుచేయగా తను సాగుచేస్తున్నటువంటి భూమి తనతండ్రి పేరుమీద ఉన్నప్పటికీ తనతండ్రి తనపైన పట్టా చేయించలేదు, ఈరెండు విషయాలను మనస్సులో పెట్టుకొని గత కొన్నిరోజులుగా తనలోతాను మదనపడుతుండేవాడని కుటుంబసభ్యులు తెలిపారు. బుధవారం తన ఫౌల్ట్రిషెడ్‌లోనే ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. బార్య ఫిర్యాదుమేరకు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.